Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com గురువారం 13 మార్చి 2025 సంపుటి :2 సంచిక: 169 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-

## అభివృద్ధి, ప్రగతివైపు
# తెలంగాణ అడుగులు







- రైతుల అభివృద్ధికి అనేక రకాల చర్యలు
- రుణమాఫీ, రైతుభరోసా వంటి పథకాల అమలు
- రికార్డుస్థాయిలో 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి
- తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉంది
- గేమ్‌చేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచింది
- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు
- తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగం
- సభకు హాజరైన విపక్షనేత కెసిఆర్

హైదరాబాద్,మార్చి12(తెలంగాణ వీణ):

అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు వేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రశంసించారు. మా ప్రభుత్వం సామాజిక న్యాయం సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. తెలంగాణకు రైతులే ఆత్మ అని, వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలు అని జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు. 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పతి చేసి దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని ప్రశంసించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు బుధవారం ఉదయం గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రసంగించారు. తెలంగాణ భౌగోళిక ప్రాంతమే కాదని, ఒక భావోద్వేగ ప్రాంతమని, స్థిరత్వం, దృఢ సంకల్పానికి గుర్తు తెలంగాణ అని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉందని, రైతులకు మద్దతివ్వడం వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే తమ బాధ్యత అని, దేశంలోనే అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని తెలియజేశారు. రైతులకు రుణమాఫీ చేశామని, ఇదే రైతుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 25.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని, ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతులకు అందిస్తున్నామని, రైతు నేస్తం అమలు చేస్తున్నామని, వరికి రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నామని, రైతుల కోసం వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశామన్నారు.

మిగతా 2లో.



2లో.

## గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లా
# గవర్నర్ ప్రసంగం

- గవర్నర్ చేత అన్నీ అబద్ధాలు చెప్పించాలి
- పటుల ఎండుతున్నా ఎక్కడా ప్రస్తావన లేదు
- మీడియా పాయింట్ వద్ద కెటిఆర్ విమర్శలు

## గవర్నర్ ప్రసంగంలో
# కొత్తదనం ఏమీ లేదు



గ్యారెంటీలపై గాంధీ కుటుంబం హామీ ఇవ్వాలి

ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,మార్చి12(తెలంగాణ వీణ):

గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం ఏమీ లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. గాంధీ కుటుంబానికి కేవలం ఎన్నికల సమయంలోనే తెలంగాణ గుర్తొస్తుందా ? అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం విఫలమవుతున్న నేపథ్యంలో గాంధీ కుటుంబం బాధ్యత తీసుకోవాలన్నారు. గాంధీ కుటుంబం సంతకాలు చేసిన గ్యారెంటీలను చూసే ప్రజలు ఓట్లు వేశారని.. స్థానిక కాంగ్రెస్ నాయకులను చూసి ప్రజలు ఓట్లు వేయలేదన్నారు. బాధ్యత తీసుకొని గాంధీ కుటుంబం తెలంగాణ ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. గవర్నర్ ప్రసంగాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో గాంధీ కుటుంబం వచ్చి ఇచ్చిన హామీల అమలుపై ప్రస్తావనే లేదని.. అబద్దాలనే మళ్లీ అందమైన భాషలో చెప్పే ప్రయత్నం చేశారని విమర్శించారు. సమావేశాల్లో ప్రభుత్వాన్ని ఎండగడుతామన్నారు. రూ.లక్షా50వేల కోట్ల అప్పులు చేసినా ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న హామీని విస్మరించిందని మండిపడ్డారు.

## త్రిభాషా విధానంపై మరోమారు అక్కసు

అది బిజెపి విద్యావిధానం అని స్టాలిన్ విమర్శలు

చెన్నై,మార్చి12(తెలంగాణ వీణ):

జాతీయ విద్యా విధానంలో భాగమైన త్రిభాషా సూత్రంపై తమిళనాడు సిఎం స్టాలిన్ మరోమారు అక్కసు వెళ్లగక్కారు. దీని అమలుపై కేంద్ర ప్రభుత్వం, తమిళనాడు సర్కార్‌ల మధ్య కొంతకాలంగా తీవ్ర వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ అంశంపై డీఎంకే- భాజపా మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఎన్ఈపీపై మరోసారి స్పందించిన తమిళనాడు ముఖ్యమంత్రి ఎమ్‌కే. స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'కేంద్రంలోని మోదీ సర్కార్ ప్రవేశ పెట్టిన ఎన్ఈపీ.. విద్యా విధానం కాదు. అది భాజపా విధానం. భారత్‌ను అభివృద్ధి చేసే ఉద్దేశం వారికి లేదు. కేంద్రం దేశవ్యాప్తంగా హిందీని వ్యాప్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. జాతీయ విద్యా విధానాన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది.



ప్రభుత్వ విద్యారంగం తీరు అధ్వాన్నం

ప్రైవేటు రంగంతో పోటీపడలేక పోతున్నారు

విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నాం

గత పాలనలో నిరుద్యోగ సమస్య తీవ్రం

అధికారంలోకి రాగానే 55 రోజుల్లో నియామకాలు

ఉద్యోగ నియామకపత్రాలు అందించిన సిఎం రేవంత్

2

## లెక్చరర్లు కళాశాలను
# తీర్చిదిద్దాలి

Title Code : 12280 Email : telanganaveenaofficial@gmail.com
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## మోడీకి ప్రత్యామ్నాయం ఏదీ!!

దేశ రాజకీయాల్లో ఇప్పుడు నిస్తేజం ఆవరించింది. బిజెపిని ఢీకొనేందుకు ఏర్పడ్డ ఇండియా కూటమి షెడ్డుకు చేరింది. కూటమిగా పనిచేసేందుకు అందులోని పార్టీలు ముందుకు రావడం లేదు. ఎవరికి వారే యమునాతీరే అన్నచందంగా పార్టీల వ్యవహారం సాగుతోంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కాంగ్రెస్ నిర్మానాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తుందన్న నమ్మకం కుదరడం లేదు. టిఎంసి,డిఎంకె పార్టీలు పార్లమెంటులో సొంత ఎజెండాతో పోతున్నాయి. వాటికి అవసరమైన మేరకు ఆందోళన చేస్తున్నాయి. డిఎంకె జాతీయ విద్యావిధానం, హిందీ వ్యతిరేకతపైనే రాజకీయాలు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అవతకవలు, ఓటరల జాబితాపై పోరాడుతోంది. మొత్తంగా అన్ని పార్టీల్లోనూ సొంత ఎజెండాలే తప్ప ప్రజల ఎజెండా కానరావడం లేదు. పార్లమెంటులో ప్రజల పక్షాన నిలిచామని చెప్పుకోవడానికి ఈ పార్టీలు పనిచేయలేక పోతున్నాయి. రెండోదఫా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. బడ్జెట్‌లో ప్రతిపాదించిన అంశాలపై నిలదీసే కార్యక్రమంకానరావడం లేదు. నాయకుడిగా రాహుల్ ఇంకా పరిణతి చెందలేదు. పార్టీ పెత్తనాన్ని అట్టిపెట్టుకోవడం మినహా దేశాన్ని నడిపించే సత్తా ఉందని నిరూపించుకోలేక పోతున్నారు. రాహుల్‌తో పోలిస్తే ప్రియాంక కొంత చురుకుగా ఉంటున్నారు. ఇకపోతే ఢిల్లీ ఎన్నికల ఫలితాల తరవాత ఆప్ ఓటమితో..ప్రత్యామ్నాయ రాజకీయాలకు గండిపడింది. ఆప్ అవినీతి కారణంగా ప్రజలు ఇతర పార్టీలను నమ్మే విధంగా లేరు. దీంతో బిజెపికి తీరుగులదేన్న విధంగా పరిస్థితి మారుతోంది. డబుల్ ఇంజన్ అంటూ మోడీ చేసిన ప్రచారం బాగా పనిచేసిందనే చెప్పాలి. అలాగే మోడీ కాంగ్రెస్ ముక్త భారత్ నినాదానికి మరింత బలం చేకూరింది. మోడీ నాయకత్వానికి తిరుగులేదని నిరూపితం అయ్యింది. బిజెపియే దేశానికి రక్ష అన్న వాదనకు కూడా బలం చేకూరింది. ఇదే సందర్భంలో ప్రత్యామ్నాయ రాజకీయాలు అంటూ బయలుదేరిన పార్టీలకు ఈ ఫలితాలు ఎదురుదెబ్బగానే భావించాలి. ప్రత్యమ్నాయ రాజకీయాలకు పెద్దగా అనుకూలం కాదని తేలింది. కాంగ్రెస్ కుటుంబ రాజకీయాలను ప్రజలు ఆమోదించడం లేదని వరుస పరిణామాలు రుజువు చేశాయి. అలాగే కాంగ్రెస్ నాయకత్వం మారాల్సిన అవసరాన్ని గుర్తించాలి. రాహుల్, ప్రియాంకలు కాంగ్రెస్ నావను గట్టెక్కించలేరని కూడా తేలిపోయింది. మోడీ ఛరిష్మా తగ్గలేదని కూడా ఢిల్లీ ఫలితాలు మరోమారు రుజువు చేస్తున్నాయి. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అంటూ మోడీ చేసిన ప్రచారం ప్రజలను ఆలోచింపచేసిందనే చెప్పాలి. ఇకపోతే సంప్రదాయ ఓటు అన్నదానికి అర్థం లేకుండా పోతోంది. ఓటర్లు కూడా ఎప్పటికప్పుడు మారుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ఫలానా పార్టీకే అంటిపెట్టుకుని ఓటర్లు ఉండడం లేదు. మోడీకి ప్రత్యామ్నాయ నేతగా ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆవిర్భవించినట్లు ప్రచారం జరిగినా..అవినీతి మరకలు అతడిని అథఃపాతాళానికి తొక్కేశాయి. ఢిల్లీలో రెండుసార్లు అధికారం నిలుపుకోవడంతో పాటు పంజాబ్‌లో అధికారం చేపట్టడంతో తనకు తిరులేదని భావించారు. ప్రధాని పదవిపై కన్నేసి అడ్డమైన గడ్డి తిన్నారు. మోడీకి తానే ప్రత్యామ్నాయం అనుకుని కేజ్రీవాల్ విర్రవీగారు. ఈ క్రమంలో నీచరాజకీయాలకు లోనయ్యారు. ఇక యూపిని తీసుకుంటే యోగి పాలనా దక్షతకు తోడు మోడీ డబుల్ ఇంజిన్ ప్రచారం బాగా పనిచేసింది. యూపిలో వరుసగా రెండోసారి అధికారం నిలుపుకోవడం కూడా బిజెపికి ఓ చరిత్రగా చూడాలి. యూపి ఫలితాలను విశ్లేషించుకుంటే ఎస్పీ బలం పుంజుకుంది. తొలిసారి వంద సీట్లను దాటింది. ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. బిఎస్పీతో పాటు కాంగ్రెస్ కూడా యూపిలో పూర్తిగా తుడిచిపెట్టుకుని పోయే పరిస్థితి ఏర్పడింది. అక్కడ రాహుల్,ప్రియాంకల ప్రచారం ప్రభావం ఏ మాత్రం కనిపించలేదు. ఇందిరతో ప్రియాంకను పోలుస్తూ ఇటీవల దేశంలో పెద్ద ఎత్తున ప్రచారం సాగినా పెద్దగా ప్రయోజనం లేకుండా పోయింది. బిజెపి పట్ల ప్రజలు ఇంకా విశ్వాసంతోనే ఉన్నారు. దీనికి ప్రధాన కారణం అవినీతి రహిత పాలన కూడా బాగా పనిచేసిందనే చెప్పాలి. దేశ ప్రయోజనాలను కూడా ప్రజలు ఆశిస్తున్నారు. అలాగే ప్రత్యామ్నాయ రాజకీయాలకు అడుగు పడుతుందా అన్నది కూడా ఇప్పుడు అనుమానంగా మారింది. కాంగ్రెస్ తాను గిరిగీసుకున్న చట్రం నుంచి బయటపడాలి. తనను తాను సంస్కరించుకోవాలి. ప్రజాపోరాటాలతో రాటుదేలాలి. కేవలం ఒక్కటంటే ఒక్క పాదయాత్ర చేసి ఇక అంతా అయ్యిందన్న ధీమాలో రాహుల్ ఉన్నారు. అలా అనుకుంటే పొరపాటు. ప్రజలు కాంగ్రెస్‌కే ఎందుకు ఓటేయాలన్న ఆలోచన కలిగించగలగాలి. గతంలో తెలంగాణ సిఎంగా ఉన్న సమయంలో కెసిఆర్ కూడా గుణాత్మక రాజకీయాలు అంటూ బయలు దేరారు. ఆయనకు మమతా బెనర్జీ, ఉద్ధవ్ థాక్రే, స్టాలిన్ లాంటి నేతలు మద్దతు పలికారు. పికె లాంటి వారు వ్యూహాలు పన్నారు. ఫలితాలు బిజెపికి వ్యతిరేకంగా వస్తాయిన అంతా ఆశించారు. కానీ ఇప్పుడు కెసిఆర్ ఫామ్ హౌజ్‌కే పరిమితం అయ్యారు. తెలంగాణలో అధికారం కోల్పోవడంతో ఆయన చురుకైన పాత్ర పోషించడం లేదు. మోడీని నిలువ రించేందుకు ప్రతిపక్షాలను ఐక్యం చేయాలన్న సంకల్పంలో ఇప్పుడు రాజకీయంగా శూన్యం ఏర్పడిందనే చెప్పాలి. ఎందుకంటే మోడీ వ్యూహాల ముందు అంతా దిగదుడుపే అని తేలిపోయింది. కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలను కుటుంబం నుంచి తప్పిస్తే తప్ప దానిని ముందుకు తీసుఉకుని వెళ్లడం సాధ్యం కాదు. ఆయా రాష్ట్రాల్లో బిజెపి అధికారం నిలబెట్టు కోవడమన్నది బిజెపికి కలసివచ్చే అంశగా చూడాలి. అలాగే మోడీ, అమిత్ షాల ఉమ్మడి నాయకత్వం పట్ల ప్రజల విశ్వాసం చెదరలేదని, వారికి తిరుగులేదని కూడా చెప్పుకో వచ్చు. ఇదే సందర్భంలో ప్రాంతీయ పార్టీలకు ప్రత్యామ్నాయం కూడా అంత సులభం కాదని కూడా గుర్తించాలి.

మొదటి పేజీ తరువాయి

## మార్చి 27 వరకు అసెంబ్లీ సమావేశాలు

హైదరాబాద్,మార్చి12(తెలంగాణ వీణ):

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మార్చి 27 వరకు జరుగుతాయి. 14న హోలీ, 16న ఆదివారం, 20, 23న సెలవులు ఉన్నాయి. ఈ నాలుగు రోజులు మినహాయించి 12 రోజులు సమావేశాలు జరగబోతున్నాయి. చాలా రోజుల తర్వాత మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. బడ్జెట్ సమావేశాల్లో పాల్గొంటారని కెటిఆర్ ఇప్పటికే ప్రకటించారు. అటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును 15వ తేదీన ప్రవేశపెట్టబోతోంది. 17, 18వ తేదీల్లో బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేకంగా చర్చలు జరుపుతారు. కీలకమైన బడ్జెట్ ను 19వ తేదీన ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెడుతారు. 20వ తేదీన సెలవు కాబట్టి 21, 22వ తేదీల్లో బడ్జెట్ మీద చర్చిస్తారు. 24 , 25, 26వ తేదీల్లో పద్దులపై చర్చలు జరుపుతారు. చివరగా 27వ తేదీన ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశ పెడుతారు. ఈ సమావేశాలు అత్యంత కీలకం కానున్నాయి. ఎందుకంటే బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం బీసీలంతా ఎదురు చూస్తున్నారు. ఈ బిల్లులో బీసీ రిజర్వేషన్ల కోటాపై స్పష్టత వస్తే కీలక పరిణామాలు చోటుచేసుకుంటాయి. అంతే కాకుండా కేసీఆర్ ఓడిపోయిన తర్వాత మొదటిసారి అసెంబ్లీలో ప్రసంగించబోతున్నారు. ప్రతిపక్షాలకు ధీటుగా సమాధానాలు చెప్పాలని రేవంత్ ప్రభుత్వం కసరత్తులు స్టార్ట్ చేసింది. కాబట్టి గతంలో జరిగిన సమావేశాల కంటే ఈ సమావేశాలు మరింత వేడెక్కడం ఖాయం. స్పీకర్ గడ్డం ప్రసాదకుమార్ అధ్యక్షతన జరిగిన బిఎసి సమావేశంలో అసెంబ్లీ పనిదినాలపై చర్చించారు. అసెంబ్లీలో స్పీకర్ ఛాంబర్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈనెల 27 వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. గురువారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టి.. దానిపై చర్చించి ఆమోదం తెలుపనున్నారు. అలాగే 14న హోలీ పండుగ నేపథ్యంలో సెలవు ప్రకటించారు. 16న ఆదివారం. 17న ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతపై చర్చించనున్నారు. 18న బీసీ కులగణన, రిజర్వేషన్లపై చర్చ జరుగనుంది. 21నబడ్జెట్‌పై చర్చించనున్నారు. అలాగే మూడు రోజుల పాటు పద్దులపై చర్చ జరుగనుంది. 27న ద్రవ్యవినిమయ బిల్లుకు ఆమోదం తెలుపుతారు. దాదాపు 11 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి. కనీసం 20 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని స్పీకర్ దృష్టికి బీఆర్‌ఎస్ నేతలు తీసుకెళ్లారు. అయితే ఈనెల 27 వరకు సభను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే బీఆర్‌ఎస్ నుంచి హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, బిజెపి నుండి మహేశ్వర్ రెడ్డి, సీపీఐ నేత కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు.

మొదటి పేజీ తరువాయి

## 20రోజులపాటు అసెంబ్లీ జరపాలి

ప్రతిపక్షాలకు మైక్ ఇవ్వొద్దని సీఎం స్వయంగా స్పీకర్‌ను బుల్డోజ్ చేస్తున్న విషయాన్ని బీఏసీలో లేవనెత్తామని తెలిపారు. సంఖ్యా బలాన్ని బట్టి బీఆర్‌ఎస్‌కు సభలో సమయం ఇవ్వాలని కోరామన్నారు. తమ విజ్ఞప్తికి అంగీకారం తెలిపారన్నారు. రైతాంగ సమస్యలు, తాగు సాగు నీటి సమస్యలపై చర్చించాలని కోరామని.. వివిధ ప్రాజక్టులు కూలిపోవటంపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశామన్నారు. మంత్రులు సభకు ప్రిపేర్ అయ్యి రావాలని కోరామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి స్పీకర్ చొరవ తీసుకుని నిధులు ఇప్పించాలని కోరినట్లు చెప్పారు. నదీ జలాల వినియోగంలో విఫలం రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీఏసీలో చెప్పామన్నారు. ఏపీ నీళ్ళు తరలించుకుపోతుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూసిందని విమర్శించారు. బిల్లులు చెల్లింపుకు 20 శాతం కమిషన్ విషయాన్ని అసెంబ్లీలో చర్చించాలని కోరినట్లు తెలిపారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవటం చర్చించాలని, బార్స్, వైన్స్, బెల్ట్ షాపులు పెంచటంపై చర్చించాలని కోరినట్లు చెప్పారు. ఎల్‌ఆర్‌ఎస్ ఉచిత హామీపై చర్చ జరపాలని డిమాండ్ చేశామన్నారురర. కాళేశ్వరం ప్రాజెక్టును కూలిన పిల్లర్‌ను కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నారని బీఏసీలో చెప్పామన్నారు. నిరుద్యోగభృతి, జాబ్ క్యాలెండర్ పై అసెంబ్లీలో చర్చించాలని బీఏసీలో కోరినట్లు హరీష్ రావు వెల్లడించారు.

మొదటి పేజీ తరువాయి

## గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం

హైదరాబాద్,మార్చి12(తెలంగాణ వీణ):

గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం ఉందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ మీడియా పాయింట్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన 420 హామీలు ఈ ప్రభుత్వం, ఆరు గ్యారంటీల గురించి ఏమైనా కొత్త విషయాలు చెబుతారేమోనని అనుకున్నామన్నారు. 'గత 15నెలల పేలవమైన, అట్టర్‌ఎ÷-లాప్ పరిపాలన గురించి ప్రాయశ్చిత్తం చేసుకునేవిధంగా గవర్నర్ ప్రసంగం ఉంటుందని భావించాం. ఇది గవర్నర్ ప్రసంగం లేదు. ఒకమాటలో చెప్పాలంటే గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా ఉంది తప్పా.. గవర్నర్ ప్రసంగంలా లేదు. గవర్నర్ నోటి వెంట ఒకటికాదు రెండు చాలా అబద్దాలు చెప్పించారు. గవర్నర్ నోటివెంట అసత్యాలు పలకాల్సి రావడంపై బాధపడుతున్నాం. కాంగ్రెస్ సర్కారు ఘోర వైఫల్యం వల్ల ఈ రోజు రాష్ట్రంలో రైతాంగం ఆందోళనలో ఉందని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ పంటలు ఎండిపోతున్నయ్. ఇప్పటికే 480 పైచీలుకు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. కనీసం ఒక మాట రైతులకు స్వాంతన చేకూర్చే, ఉపశమనం, భరోసా ఇచ్చేమాట గవర్నర్ నోటినుంచి వస్తుందేమోననని ఆశించాం. పంటలు ఎండిపోకుండా కాపాడుతాం. పంటలకు నీరు ఇస్తాం. బుద్ధి తెచ్చుకున్నాం. ఇకనైనా బుద్ధితో మెదులుతామని చెప్పి ఒక్క మాట చెబుతారని అనుకున్నాం. వారి నోటివెంట ఒక్క మాట రాలేదు. అసలు ఈ రోజు వరకు రాష్ట్రంలోని ఏ గ్రామంలో కూడా 25శాతం నుంచి 30శాతానికి మించి రుణమాఫీ జరుగలేదు. దీనిపై పోయిన శాసనసభలో ప్రభుత్వాన్ని అడిగినం. సీఎం సొంత ఊరికి పోదామా? సొంత నియోజకర్గానికి పోదామా? ప్లేస్, సమయం మీ ఇష్టం.. ఊరు మీఇష్టం అని చెప్పాం. ఒక ఊరిలో వందశాతం రుణమాఫీ జరిగితే మేం అందరం రాజీనామా చేస్తామని చెప్పాం. కానీ, మళ్లీ ఈ రోజు గవర్నర్ నోటివెంట రుణమాఫీ అయిపోయింది.. లక్షలాది మంది రైతులు సంతోషంగా ఉన్నరని గవర్నర్‌తో అబద్దాలు చెప్పించి.. గవర్నర్ స్థాయిని సైతం దిగజార్చి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం తన భ్రష్టత్వాన్ని, నీచత్వాన్ని బయటపెట్టుకుంది' అంటూ కేటీఆర్

మండిపడ్డారు. పెట్టుబడి సాయం అందని రైతులు, రుణమాఫీ కాక.. కేసీఆర్ హయాంలో ఉన్న రైతుబంధును సైతం కనీసం అమలు చేసే పరిస్థితి లేక ఆగమాగమైపోతుంటే.. రైతుబంధు మొత్తం అందింది.. అది మాత్రమే కాకుండా రైతు కూలీలకు సహాయం చేస్తున్నామని గవర్నర్ నోటి వెంట అబద్దాలు చెప్పించడమంటే గవర్నర్‌కు కూడా అవమానం. గవర్నర్ దీన్ని గుర్తించాలి. సాగునీటి సంక్షోభం రోజురోజుకు తీవ్రమవుతుంది. కేసీఆర్‌పై ద్వేషంతో, బీఆర్‌ఎస్‌పై గుడ్డి కోపంతో మేడిగడ్డకు మరమ్మతులు చేయకుండా 15నెలలు ఎండపెట్టడం వల్ల గోదావరి పరీవాహక ప్రాంతంలో ఎండిపోతున్న ప్రతి ఎకరా పంటకు బాధ్యత తీసుకోవాల్సింది రేవంత్‌రెడ్డి అనే ఈ ముఖ్యమంత్రి. రేవంత్‌రెడ్డి అనే చేతగాని ముఖ్యమంత్రి వల్ల రాష్ట్రంలో లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండుతున్నాయి. పంట ఎండిపోయి రైతులు అవస్థలుపడుతున్న రైతులు.. పంటలకు నిప్పుపెట్టుకుంటున్నరు రైతులు, పొలాల్లో గొర్రెలు మేకలను మేపుతున్న రైతులు గవర్నర్ ప్రసంగం నుంచి ఒక్క మాట కోసం ఇవాళ ఎదురుచూశారు. మేం పంటలు ఎండిపోకుండా కాపాడుతాం.. మేం ఉన్నాం.. ఈ ప్రభుత్వం మీకు భరోసా ఇస్తుంది. మేడిగడ్డను రిపేర్ చేస్తాం. ఇన్నిరోజులు కేసీఆర్‌పై కోపంతో తప్పు చేశామని ప్రాయశ్చిత్తం చేసుకుంటరనుకున్నామని.. కానీ, ఆ సోయి ఈ ప్రభుత్వానికి లేదు. కనీసం ఒక మాట మాత్రంగా కూడా ఎండుతున్న పంటలు, సాగునీటి సంక్షోభం.. 480 మంది రైతుల ఆత్మహత్యలపై ఒక్కమాట మాట్లాడకపోవడం అంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రాధాన్యతలు ఎట్ల ఉన్నయో దీన్ని బట్టే తెలుసుకోవచ్చని అంటూ కేటీఆర్ విమర్శించారు.

మొదటి పేజీ తరువాయి

## తెలంగాణ అడుగులు

గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణి కల్పిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ వివరించారు. ఘనమైన సంస్కృతి నిలయం తెలంగాణ అని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రజల కోసం గద్దర్, అంజయ్య వంటి ఎందరో కృషి చేశారన్నారు. జననీ జయకేతనం రాష్ట్ర గీతంగా చేసుకున్నామని తెలిపారు. సామాజిక న్యాయం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించుకున్నామన్నారు. తెలంగాణ ప్రజల కలల సాకారానికే ఈ బడ్జెట్ అని అన్నారు. ప్రజలే కేంద్రంగా పాలన కొనసాగుతోందని గవర్నర్ వెల్లడించారు. ల్గ÷తులకు మద్దతివ్వడం, వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. దేశంలోనే ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రైతులకు రుణమాఫీ చేశామని.. ఇదే రైతుల పట్ల చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 23.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని తెలిపారు. ప్రజలే కేంద్రంగా పాలన సాగుతోందని, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు, మహిళలు, యువతకు అన్ని విధాలా సహకారం అందిస్తామని చెప్పారు. రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఘనమైన సంస్కృతికి నిలయం తెలంగాణ అని పేర్కొన్నారు. తెలంగాణ పురోగమించడమే కాదు.. రూపాంతరం చెందుతోందన్నారు. సమ్మిళిత, స్వయం సమృద్ధి, సాధికార తెలంగాణ విజన్‌తో పని చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సమృద్ధికి దిక్సూచిగా ఉండేలా తెలంగాణ నమూనా ఉండాలని, తెలంగాణ భౌగోళిక పాత్రమే కాదు.. ఒక భావోద్వేగమన్నారు. తెలంగాణ స్థిరత్వం, దృఢసంకల్పానికి గుర్తు అన్నారు.రైతుల స్వేదం, కష్టం మన ప్రజలను పోషిస్తోందన్నారు. 260లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తితో దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని తెలిపారు. ఇది మన రైతుల స్థిరత్వం, అంకిత భావానికి ఓ సాక్ష్యమన్నారు. రూ.2లక్షల పంట రుణమాఫీని అమలు చేస్తున్నట్లు గవర్నర్ పేర్కొన్నారు. ఇది ప్రభుత్వం చేసిన వాగ్దానాల నిర్దిష్ట కాల అమలుకు సాక్ష్యమన్నారు. రైతు భరోసా కింద నేరుగా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా యువతకు సాధికారత లభిస్తోంది. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అగ్రశ్రేణి శిక్షణ అందుతోంది. సివిల్ సర్వీసు పరీక్షల ఆశావహుల కోసం రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం తెచ్చాం. గతేడాది 55 వేల మందిగా పైగా యువత పభుత్వోద్యోగాలు పొందారు. ఆరోగ్యశ్రీ పథకం కవరేజీ రూ.10 లక్షల వరకు పెంచాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లు ప్రతిపాదించాం. ఎస్సీ ఉపవర్గీకరణ కోసం బిల్లును ప్రవేశపెట్టనున్నామని గవర్నర్ అన్నారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ గురువారానికి వాయిదా పడింది. సమావేశాలకు ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు హాజరయ్యారు. గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో విపక్ష సభ్యులు నిరసనలు వ్యక్తం చేశారు.

## లెక్చరర్లు కళాశాలను తీర్చిదిద్దాలి

హైదరాబాద్,మార్చి12(తెలంగాణ వీణ):

తెలంగాణలోని ఇంటర్ కాలేజీలను గొప్పగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత జూనియర్ లెక్చరర్ల మీద ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు వేగంగా చేపట్టిందన్నారు. గత ప్రభుత్వం సాగదీసి నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమైందని.. కానీ తాము మాత్రం 55 రోజుల్లోనే నియామకాలు పూర్తి చేశామని రేవంత్ చెప్పుకొచ్చారు. కొత్తగా ఉద్యోగాలు పొందిన 1292 మంది జూనియర్ లెక్చరర్లకు, 240 మంది పాలిటెక్నికల్ లెక్చరర్లకు రవీంద్ర భారతిలో సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పడిపోవడం ఆందోళనకరమన్నారు. కొత్తగా నియామకమైనవారు తెలంగాణ భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని సూచించారు. ఉద్యోగాలపై కోర్టుల్లో చిక్కుముడులు విప్పుతూ సమస్యలు పరిష్కరిస్తున్నా మన్నారు. తెలంగాణలో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలతో గవర్నమెంట్ విద్యాలయాలు పోటీ పడలేకపోవడం బాధాకరం అన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో చదువు చెప్పే వారికన్నా గవర్నమెంట్ లెక్చరర్లకే ఎక్కువ నాలెడ్జ్ ఉందని.. అయినా రిజల్ట్ వారికంటే తక్కువ రావడంపై శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రైవేట్ సంస్థలకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలను తీర్చి దిద్దాలని చెప్పుకొచ్చారు. ఒక ఇంట్లో ప్రభుత్వ ఉద్యోగం వస్తే..ఆ కుటుంబ భవిష్యత్ మారిపోతుందని.. వారి కష్టాలన్నీ తొలగిపోతాయని వివరించారు. భవిష్యత్ లో మరిన్ని నోటిఫికేషన్లు ఇచ్చి తాము ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడటంలో నిరుద్యోగుల పాత్ర కీలకం అని గుర్తు చేశారు.ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి సీఎం అభినందలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాటల ప్రకారం 57,946 ఉద్యోగ నియామకాలు చేపట్టామని గర్వంగా చెబుతున్నామన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అయినా మొదటి సంవత్సరంలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అభివృద్ధి పథంలో నడిస్తే భవిష్యత్‌తరాల అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగం కూడా ఒక కారణమన్నారు. తెలంగాణ సాధనలో నిరుద్యోగులది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. కేసీఆర్ కుటుంబంలో ఉద్యోగాలు పోవడం వల్లే ఇప్పుడు నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టామని తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని గ్రహించాలన్నారు. 55 రోజుల్లోనే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. విద్యార్థులపై ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదని.. అది వారి భవిష్యత్‌కు పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచాలని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో విద్యాప్రమాణాలు పెంచేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మించబోతున్నామన్నారు. ఇటీవలే 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం రూ.11000 కోట్లు కేటాయించామని తెలిపారు. విద్యార్థి, నిరుద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని సీఎం చెప్పారు. చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉండాలన్నారు. ప్రపంచమంతా తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఐటీ, ఫార్మా రంగాల్లో ప్రపంచానికే తెలంగాణ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయన్నారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. క్రీడలు మన దేశ ప్రతిష్టను పెంపొందిస్తాయని చెప్పుకొచ్చారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామన్నారు. బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చామన్నారు. పారాలింపిక్స్ క్రీడాకారిణి దీప్తికి గ్రూప్-2 ఉద్యోగం ఇచ్చామని అన్నారు. కొంతమంది స్టేచర్ స్టేచర్ అని మాట్లాడుతున్నారని.. స్టేచర్ ఉందని విర్రవీగినవారు స్ట్రెచర్ మీదకు వెళ్లారన్నారు. స్టేచర్ అనేది స్థానానికి తప్ప వ్యక్తులకు ఉండదని తెలిపారు. కేసీఆర్ తమకు వారసత్వంగా ఇచ్చింది అప్పులు, తప్పులు మాత్రమే అని అన్నారు. ప్రతీ నెలా రూ. 6500 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులు తప్పులకే సరిపోతుందన్నారు. రాష్ట్రానికి కేసీఆర్ ఆర్థికంగా క్యాన్సర్ ఇచ్చారని.. క్యాన్సర్ ముదురుతుంటే రాష్ట్రం దివాళా తీసిందంటారా అని అంటున్నారని.. వాస్తవాన్ని ఎన్నాళ్ళు దాచిపెడతారని అన్నారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# శ్రీపెద్దమ్మ, పెద్దిరాజు కళ్యాణ విగ్రహాల విరాళం

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 12 :**



శామీర్ పేట్ గ్రామంలో బుధవారం నిర్వహించిన పెద్దమ్మ బోనాల జాతరలో భాగంగా శ్రీపెద్దమ్మ, పెద్దిరాజు కళ్యాణ విగ్రహాలను శామీర్ పేట్, అలియాబాద్, పూడూర్ ఉమ్మడి గ్రామాల మత్స్య సహకార సంఘం అధ్యక్షులు దొంతరబోయిన రాజు ముదిరాజ్ విరాళంగా అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ప్రసాద్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి రమేష్ ముదిరాజ్, కోశాధికారి పద్మారావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పెద్దమ్మ పెద్దిరాజు కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గ్రామాల సభ్యులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఆరోగ్య పథకంపై త్వరలో సమావేశం...

### -టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి దామోదర్ హామీ...

**తెలంగాణవీణ , హైదరాబాద్ :**

రాష్ట్రంలో జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పథకాన్ని పగడ్బందీగా అమలు చేసేందుకు గాను త్వరలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహిస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి.దామోదర్ రాజ నరసింహా హామీ ఇచ్చారు.బుధవారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో ప్రతినిధి బృందం అసెంబ్లీలోని ఛాంబర్ లో మంత్రి దామోదర్ రాజ నర్సింహాను కలిసి జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుపై చర్చించింది. అంతేకాకుండా వినతి పత్రాన్ని అందించింది. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా రాష్ట్రంలో జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుకాక పోవడంతో జర్నలిస్టులు అనుభవిస్తున్న కష్టాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అసలే ఆర్థిక కష్టాలతో జీవితాలు కొనసాగిస్తున్న జర్నలిస్టులకు, వైద్య ఖర్చులు మరింత భారంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి జర్నలిస్టులు వైద్యం పొందే పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. దీనిపై స్పందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు ప్రత్యేక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్లూరి రాములు, రాష్ట్ర కార్యదర్శి వరకాల యాదగిరి, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు రజనీకాంత్ తో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు ఉన్నారు..








ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

## ఎంఎస్ఎఫ్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు..

**తెలంగాణ వీణ/ఓయూ:**

భగ్గుమన్న ఉస్మానియాలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం.ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ మాట్లాడుతూ..శాంతియుతంగా నిరసన చేసుకునే హక్కును హరిస్తూ ఎంఎస్ఎఫ్ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ..తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం.ఉద్యమాలకు కేంద్ర బిందువైన ఆర్ట్స్ కళాశాల ప్రాంగణం ముందు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం. ప్రజాపాలనని చెప్పుతూ గత ప్రభుత్వంలో కూడా లేనంత నియంత పోకడలను అనుసరిస్తున్న రేవంత్ రెడ్డికి మాదిగ జాతి త్వరలోనే బుద్ధి చెబుతుంది. ఎస్సీరిజర్వేషన్ల వర్గీకరణ లేకుండా ఉద్యోగ ఫలితాలను విడుదల చేస్తూ మాదిగ జాతికి ద్రోహం చేస్తున్న రేవంత్ సర్కార్. వర్గీకరణ చట్టం అయ్యేంతవరకు ఉద్యోగ ఫలితాలలో










వర్గీకరణ అమలు చేసేంతవరకు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ విద్యార్థుల పోరాటం ఆగదు..ఎంఎస్ఎఫ్ నాయకులారా ఉస్మానియా ఎంఎస్ఎఫ్ నాయకుల అరెస్టును నిరసిస్తూ నిరసన కార్యక్రమాలను ఉధృతం చేయండి.

ఈ కార్యక్రమంలో ఎం రాష్ట్ర కార్యదర్శి బైరపోగు శివకుమార్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి చెడిపల్లి రఘువరన్ మాదిగ, హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఈదుల రాజీవ్ ప్రదీప్ మాదిగ, జిల్లా నాయకులు ప్రేమ్ కుమార్ మాదిగ, చిరంజీవి మాదిగ,అజిత్ మాదిగ, శ్రీశైల మాదిగ తదితరులు పాల్గొన్నారు.


# శామీర్ పేట్ పెద్దమ్మతల్లి జాతర

## దర్శించుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, వజ్రేష్ యాదవ్

**తెలంగాణ వీణ,**

**మేడ్చల్ జిల్లా 12 :**

శివసత్తుల పూనకాలు, బోనాల ఊరేగింపు మధ్య శామీర్‌పేట పెద్దమ్మతల్లి జాతర అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగింది. బుధవారం జాతర సందర్భంగా గణపతి పూజ, శివ కళ్యాణం, అమ్మవారి కళ్యాణం, హోమం, బోనాల ఊరేగింపు, జాతర కార్యక్రమాలను నిర్వహించి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, పీసీసీ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేశ్‌యాదవ్, ప్రభాకర్‌గౌడ్, కట్టమైసమ్మ కమిటీ చైర్మన్ మహేందర్‌యాదవ్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ ప్రసాద్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి శాగంటి రమేశ్, కోశాధికారి పద్మారావు, సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్య, మాజీ జడ్పీటీసీ అనిత లాలయ్య, ఎంపీపీ ఎల్లూభాయి బాబు, మాజీ సర్పంచ్‌ల కిశోర్‌యాదవ్, మాజీ ఎంపీటీసీలు సాయిబాబు, రేణుక మహేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడు వై ఎస్ గౌడ్, హనుమాన్‌దాస్, చాంద్‌పాషా, వెంకట్‌రెడ్డి, ఆనంద్, నవీన్, పవన్, సత్య నారాయణ, యాదగిరి, రాజు, ఇర్ఫాన్, మధుసూదన్ రెడ్డి, భాస్కర్, శేఖర్, రాజు, బద్రీ వార్డు సభ్యులు, ముదిరాజ్ సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.





# కోటరీ గుప్పెటిట్లో జగన్

## అందుకే బయటకు రాక తప్పలేదు-మాజీ ఎంపి విజయసాయి రెడ్డి

### -కాకినాడపోర్టుపై సిఐడి విచారణకు హాజరు

**అమరావతి,మార్చి12(తెలంగాణ వీణ):**

జగన్ చుట్టూ కోటరీ ఉందని.. ఆ కోటరీ వల్లే ఆయనకు తాను దూరమైనట్లు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. జగన్ మనసులో స్థానం లేదని తెలిశాక తన మనసు విరిగిపోయిందన్నారు. అందుకే పార్టీ నుంచి వెళ్లిపోతున్నానని జగన్‌కు చెప్పినట్లు సాయిరెడ్డి పేర్కొన్నారు. కాకినాడ పోర్టు అక్రమాల కేసులో సీఐడీ విచారణ ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ‘కోటరీ నుంచి బయటపడితేనే జగన్‌కు భవిష్యత్తు ఉంటుంది. జగన్ చుట్టూ కొందరు నేతలు కోటరీగా ఏర్పడ్డారు. జగన్‌ను కలవాలంటే ఈ కోటరీకి లాభం చేకూర్చాలి. నాయకుడు అనేవాడు చెప్పుడు మాటలు నమ్మకూడదు‘ అని వ్యాఖ్యలు చేశారు. ‘కాకినాడ పోర్టులో వ్యాపారం చేశారా? లేదా? అన్న విషయం తనకుకు తెలియదని సీఐడీ విచారణలో చెప్పానని అన్నారు.



గురువారం 13 మార్చి 2025

తెలంగాణ వీణ

హైదరాబాద్

# నీరులేక ఎండిపోతున్న పదిలక్షల ఎకరాల యాసంగి పంటలను కాపాడాలి..

## ప్రాజెక్టులనుండి నీటిని పొలాలకు, చెరువులకు తక్షణం విడుదల చేయాలి.

## తెలంగాణ రైతు సంఘం డిమాండ్...

**తెలంగాణ వీణ / బోడుప్పల్**

రైతులు 2024-25 సంవత్సరం లో రాష్ట్రంలో 56లక్షల ఎకరాల్లో వరిపంటలు వేశారు. 7 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటలు వేశారు. నీరులేక ఇందులో 10లక్షల ఎకరాల పంటలు ఎండిపోతున్నాయి. వీటిని కాపాడడానికి ప్రాజెక్టుల నుండి తక్షణం నీటిని విడుదల చేయాలని, చెరువులు నింపాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. ఈ సంవత్సరం పడిన వర్షాలకు ప్రాజెక్టులలో, చెరువులలో నీరు ఉండడం కారణంగా వానాకాలం 160 లక్షల టన్నుల వరిదాన్యం దిగుబడి వచ్చింది. యాసంగిలో కూడా 56లక్షల ఎకరాల్లో వరిపంట, మరో 7 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంట వేశారు. ఇవికాక జొన్న, పప్పుదాన్యాలు, నూనెగింజల పంటలు కూడా వేశారు. నీటి లభ్యతను బట్టి పంటలు వేయడానికి వ్యవసాయశాఖ, రెవెన్యూశాఖ, ఇరిగేషన్ శాఖ అనుమతి ఇవ్వాలి. యాసంగి పంటలు వేసే టప్పుడు ఎలాంటి అభ్యంతరం చెప్పకుండా ఉండడంతో రైతులు ఆదాయాన్ని ఆశించి పంటలు వేశారు. మరో నెల రోజుల్లో పంటలు కోతకు వస్తాయి. ఈ సందర్భంగా రాష్ట్రంలో దాదాపు 10లక్షల ఎకరాల వరిపంట నీరులేక ఎండిపోతున్నది. ఎకరాకు రూ.30,000లకు పైన పెట్టుబడి పెట్టిన రైతులు నష్టపోతున్నారు. చెరువుల్లో నీరు తగ్గడంతో భూగర్భ జలాలు కూడా పడిపోయాయి. దీనితో బావులకింద వేసిన పంటలు కోతకు వచ్చే సందర్భంగా ఎండిపోతున్నాయి. వ్యవసాయ శాఖకు ప్రణాళిక లేదన్నది ఈ సంఘటనతో బలపడుతున్నది. ఎండిపోతున్న పంటలను రక్షించడానికి రైతులు ఆందోళన చేపట్టినప్పటికీ ఏమాత్రం కదలిక రావడంలేదు. 5/3/2025 నాటికి పది ప్రాజెక్టులలో 346.42 టిఎమ్‌సీల నీరు నిల్వ ఉంది. ఇందులో డెడ్ స్టోరేజీ 150టిఎమ్‌సీలు పోగా 196.42 టిఎమ్‌సీల నీరు నిల్వ ఉంది. ఈ నీటిని విడుదల చేసి పంట పొలాలకు మరియు చెరువులు నింపడానికి యుద్ధ ప్రాతిపధికన చర్యలు చేపట్టాలి. కానీ, పంటలు ఎండిపోయి పశువులకు మేపుకుంటున్నా వ్యవసాయశాఖ నిద్దుర పోతున్నది. రైతుల పెట్టుబడి నష్టాన్ని గుర్తించడం లేదు. ఇప్పటికైనా మరింత నష్టం జరగకుండా వెంటనే ప్రాజెక్టులనుండి నీటిని విడుదల చేయాలి. చెరువులు నింపడంద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయి. శ్రీశైలం (73.53 టిఎమ్‌సీలు), నాగార్జున సాగర్ (161.59 టిఎమ్‌సీలు), సింగూరు (22.48 టిఎమ్‌సీలు), శ్రీరాంసాగర్ (30.82 టిఎమ్‌సీలు), ఎల్.ఎమ్.డి (11.63 టిఎమ్‌సీలు), ఎల్లంపల్లి (12.89 టిఎమ్‌సీలు) నీరు ఉంది. పంటలకు వదిలినప్పటికీ రానున్న మూడు మాసాలకు త్రాగునీటికి ఎలాంటి ఇబ్బంది రాదు. త్రాగునీటి పేరుతో నీటిని నిల్వ పెట్టడం పంటలను నష్టపరచడానికే. క్రిష్ణా, గోదావరి రివర్‌బోర్డులపై ఒత్తిడి తెచ్చి నీటిని విడుదల చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు, ప్రధాన కార్యదర్శి టీ. సాగర్ డిమాండ్ చేస్తున్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్య పథకంపై త్వరలో సమావేశం

## టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి దామోదర్ హామీ

**తెలంగాణా వీణా హైదరాబాద్**



రాష్ట్రంలో జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పథకాన్ని పగడ్బందీగా అమలు చేసేందుకు గాను త్వరలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహిస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి.దామోదర్ రాజ నరసింహా హామీ ఇచ్చారు.

బుధవారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో ప్రతినిధి బృందం అసెంబ్లీలోని ఛాంబర్ లో మంత్రి దామోదర్ రాజ నర్సింహాను కలిసి జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుపై చర్చించింది. అంతేకాకుండా వినతి పత్రాన్ని అందించింది. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా రాష్ట్రంలో జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుకాక పోవడంతో జర్నలిస్టులు అనుభవిస్తున్న కష్టాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అసలే ఆర్థిక కష్టాలతో జీవితాలు కొనసాగిస్తున్న జర్నలిస్టులకు, వైద్య ఖర్చులు మరింత భారంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి జర్నలిస్టులు వైద్యం పొందే పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. దీనిపై స్పందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు ప్రత్యేక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కురి రాములు, రాష్ట్ర కార్యదర్శి వరకాల యాదగిరి, అంకం మురళి దర్ ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు రజనీకాంత్ తో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు ఉన్నారు.

# మున్నూరు కాపు మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదుగాలి





**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 12 :**

మున్నూరు కాపు మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదుగాలని మున్నూరు కాపు మహిళా పరస్పర సహాయ వినియోగాదారుల సహకార సంఘం చైర్ పర్సన్ తెప్ప అరుణ పటేల్ అన్నారు. మున్నూరు కాపు మహిళా పరస్పర సహాయ వినియోగాదారుల సహకార సంఘం లిమిటెడ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ ల సమావేశం అత్వెల్లిలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్నూరు కాపుల ప్రధాన వృత్తి వ్యవసాయం అన్నారు. ఎండనక వాననానక పకృతి వైపరీత్యాలను తట్టుకుని పంటలు పండిస్తే గిట్టుబాటు ధరలు రాక మధ్య దళరీల చేతిలో మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్నూరు కాపు మహిళా మాక్స్ ద్వారా నేరుగా రైతుల దగ్గర ఉత్పత్తులను కోని నేరుగా వినియోగదారులకు అందించడం మధ్యదలారి వ్యవస్థ రూపుమాపే లక్ష్యంగా ఏర్పాటు చేసే లక్ష్యం తో ఏర్పడిందని అన్నారు. కేంద్ర కార్యాలయం కీసరలో ఏర్పాటు చేయాలనీ ఇన్ లెట్ ద్వారా కల్తీ లేని నిత్యావసర వస్తువులను ఏప్రిల్ లో వినియోగదారులకు అందించే పని ప్రారంభించాలి అని బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ లు తీర్మానం చేశారు ఈ సందర్భంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం, డైరెక్టర్ ఉప్పు పద్మ రవీందర్ వివాహ వార్షికోత్సవము ఘనంగా సంస్థ వైస్ చైర్పర్సన్ కల్లూరి కీర్తన హనుమంత రావు పటేల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి డైరెక్టర్లలందరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో మున్నూరు కాపు మహిళా మాక్స్ సంస్థ ఉన్నత కార్యనిర్వాహన అధికారి సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్, కడారు మహేశ్వరీ రమేష్ పటేల్, పోరెడ్డి జయ, శ్రీనివాస్ పటేల్ మట్టి మంజుల బాలరాజు పటేల్ వేల్పుల మాదవి శ్రీనివాస్ పటేల్ చిందం ఇందిరా మహేందర్ పటేల్ ఆకుల రాధికా సతీష్ పటేల్ పర్వత సంధ్య సతీష్ పటేల్ మీడివెల్లి అన్న పూర్ణ సంపత్ పటేల్ ఉప్పు పద్మ రవీందర్ పటేల్ ఆవుల విజయ రామా రావు అల్వూరి శైలజ ప్రదీప్ పటేల్ ఇందూరి లత తురుపతి పటేల్ కోట్ల సింధూజ ప్రేమ్ కుమార్ పుటం శ్రీ దివ్య విజయందర్ పటేల్ బొజ్జ రాధికా రమేష్ పటేల్ మున్నూరు సావిత్రి జయపాల్ రెడ్డికొత్త ముక్తా బాయ్ కోట్ల వినోద్ జంద్రల్ మేనేజర్, మొగిలి దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారులని మున్నూరు కాపు మహిళా పరస్పర సహాయ వినియోగాదారుల సహకార సంఘం లిమిటెడ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ ల సమావేశం మయూరి రిసార్ట్ అత్వెల్లి మేడ్చెల్ జిల్లాలో సంస్థ చైర్ పర్సన్ తెప్ప అరుణ పటేల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మున్నూరు కాపు మహిళా మాక్స్ సంస్థ ఉన్నత కార్యనిర్వాహన అధికారి సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్ మాట్లాడుతూ అన్నారు మున్నూరు కాపుల ప్రధాన వృత్తి వ్యవసాయం అని వారు ఎండనక వాననానక పకృతి వైపరీత్యాలను తట్టుకుని పంటలు పండిస్తే గిట్టుబాటు ధరలు రాక మధ్య దళరీల చేతిలో మోసపోతున్నారు అని ఆయన ఆవేదన చెందారు మున్నూరు కాపు మహిళా మాక్స్ ద్వారా నేరుగా రైతుల దగ్గర ఉత్పత్తులను కోని నేరుగా వినియోగ దారులకు అందించడం మధ్యదలారి వ్యవస్థ రూపుమాపే లక్ష్యంగా ఏర్పాటు చేసే లక్ష్యం తో ఏర్పడిందని అన్నారు కేంద్ర కార్యాలయం కీసరలో ఏర్పాటు చేయాలనీ ఇన్ లెట్ ద్వారా కల్తీ లేని నిత్యావసర వస్తువులను ఏప్రిల్ లో వినియోగదారులకు అందించే పని ప్రారంభించాలి అని బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ లు తీర్మానం చేశారు ఈ సందర్భంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం, డైరెక్టర్ ఉప్పు పద్మ రవీందర్ వివాహ వార్షికోత్సవము ఘనంగా సంస్థ వైస్ చైర్పర్సన్ కల్లూరి కీర్తన హనుమంత రావు పటేల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి డైరెక్టర్లలందరిని ఘనంగా సన్మానించారు కార్యక్రమములో కడారు మహేశ్వరీ రమేష్ పటేల్ పోరెడ్డి జయ శ్రీనివాస్ పటేల్ మట్టి మంజుల బాలరాజు పటేల్ వేల్పుల మాదవి శ్రీనివాస్ పటేల్ చిందం ఇందిరా మహేందర్ పటేల్ ఆకుల రాధికా సతీష్ పటేల్ పర్వత సంధ్య సతీష్ పటేల్ మీడివెల్లి అన్న పూర్ణ సంపత్ పటేల్ ఉప్పు పద్మ రవీందర్ పటేల్ ఆవుల విజయ రామా రావు అల్వూరి శైలజ ప్రదీప్ పటేల్ ఇందూరి లత తురుపతి పటేల్ కోట్ల సింధూజ ప్రేమ్ కుమార్ పుటం శ్రీ దివ్య విజయందర్ పటేల్ బొజ్జ రాధికా రమేష్ పటేల్ మున్నూరు సావిత్రి జయపాల్ రెడ్డికొత్త ముక్తా బాయ్ కోట్ల వినోద్ జంద్రల్ మేనేజర్, మొగిలి దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారిన వేళ

**తెలంగాణ వీణ,చేగుంట**

మెదక్ జిల్లా చేగుంట మండలం రెడ్డి పల్లి ప్రాథమికొన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నవత్ సురేష్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఉదయం తరగతులు బోధిస్తూ పాఠశాల నిర్వహణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొని,డి ఈ ఓ గా సొయాప్,ఎం ఈ ఓ గా రిషిక, హెచ్ ఎం గా మధుప్రియ, ఉపాధ్యాయులుగా రక్షిత, షర్మిల, సహస్ర, నందిత, కీర్తన, సంజయ్, వర్షిత్, రామ్ చరణ్, లక్ష్మణ్, కార్తీక్ ,లు బాధ్యతలు నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుమతి, రజనీదాస్, చర్ల రామకృష్ణ, సుమలత,పాల్గొన్నారు.



# మెదక్ జిల్లా చేగుంట మండలంలోని 10 గ్రామాలను సేహగల్ ఫౌండేషన్ వారు దత్తత

**తెలంగాణ వీణ,చేగుంట**

చేగుంట మండలం వడియారం గ్రామంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్లో హైటెక్ సీడ్ కంపెనీ సహకారంతో సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మినీ కిసాన్ మేళా నిర్వహించారు చేగుంట మండలంలోని 10 గ్రామాలను సేహగల్ ఫౌండేషన్ వారు దత్తత తీసుకొని ఎన్నో రకాల వ్యవసాయ నికి సంబంధించిన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది దాన్లో భాగంగా నేడు మినీ కిసాన్ మేళా నిర్వహించారు ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళ రైతులను, ప్రగతిశీల మహిళా రైతులను శాలువా మెమెంటలతో ఘనంగా సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ మహిళ రైతుల సాధికారత మరియు మెరుగైన యాజమాన్య పద్ధతులపై మహిళ రైతుల సామర్థ్యం పెంపొందించి మహిళా రైతులపై నికర ఆదాయం పెంచి వారి జీవనశలిని పెంచడమే ఫౌండేషన్ లక్ష్యమని వారన్నారు, మహిళా రైతుల ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సెహగల్ ఫౌండేషన్ ప్రోగ్రాం ఆఫీసర్ వాణి శేఖర్, స్థానిక తహసిల్దార్ నారాయణ, ఇంచార్జ్ వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్ నారాయణ, డాక్టర్ రవి కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త, హైటెక్ సీడ్ మేనేజింగ్ డైరెక్టర్ మోయినావుద్దీన్ హుస్సేన్, హైటెక్ సీడ్ కంపెనీ ప్రతినిధులు బిందు, డాక్టర్ విభ, డాక్టర్ గాయత్రి,






# గ్రూప్స్ ఫలితాల్లో సత్తా చాటిన ఉపాధ్యాయుడు

**తెలంగాణ వీణ, చేగుంట**

టీజీపీఎస్సీ విడుదల చేసిన గ్రూప్స్ ఫలితాల్లో చేగుంట మండలం బోనాల గ్రామానికి చెందిన అల్లి విజయ సేన రెడ్డి రాష్ట్ర స్థాయిలో 259 ర్యాంకుతో సత్తా చాటారు. ప్రస్తుతం చేగుంట మండల కేంద్రంలోని మక్కారాజపేట ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న అతను గ్రూప్స్ కు ఎంపిక కావడం పట్ల మండల ప్రజలు, కుటుంబీకులు అభినందనలు తెలిపారు. తాను మాట్లాడుతూ నిరంతరం, శ్రమ, కృషి, కుటుంబ ప్రోత్సాహంతోనే విజయం సాధించగలిగానని అన్నారు, గ్రూప్ 2 ఉపాధ్యాయుడి ఎంపిక పట్ల పిఆర్టియు మండల అధ్యక్షుడు గజగట్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, రాజశేఖర్ పలువురు అభినందనలు తెలిపారు.



# భారత్-పాక్ సరిహద్దుల్లో విద్యుత్ ప్రాజెక్టు

## సభలో చర్చ..ప్రభుత్వ తీరుకు నిరసనగా వాకౌట్

న్యూఢిల్లీ,మార్చి12(తెలంగాణ వీణ):

భారత్, పాకిస్తాన్ సరిహద్దుకు చేరువలో పునరుపయోగ విద్యుత్ ప్రాజెక్టుకు అనుమతి మంజూరుపై బుధవారం లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు, ముఖ్యంగా కాంగ్రెస్, డిఎంకె సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి 'సంతృప్తికర సమాధానం రాకపోవడంతో' వారు ఆతరువాత సభలో నుంచి వాకౌట్ చేశారు. కాంగ్రెస్ సభ్యుడు మనీష్ తివారీ ప్రశ్నోత్తరాల సమయంలో ఒక అనుబంధ ప్రశ్న అడుగుతూ, జాతీయ భద్రత, ఇంధనశక్తి భద్రత కలసి సాగవలసి ఉంటుందని అన్నారు. పునరుపయోగ విద్యుత్ ప్రాజెక్టు అంతర్జాతీయ సరిహద్దు (ఐబి)కి ఒక కిలోమీటర్ సమీపం వరకు ఏర్పాటు అవుతుందని ఆయన చెప్పారు. భద్రత ప్రొటోకాల్ ప్రకారం, ఏ భారీ మౌలికవసతుల కల్పన ప్రాజెక్టు అయినా ఐబికి కనీసం పది కిలోమీటర్ల దూరంలో ఉండాలని ఆయన అన్నారు. ప్రతిపాదిత ప్రాజెక్టుకు ఏ సడలింపు అయినా మంజూరు చేశారా అని తివారీ అడిగారు. ఏ ప్రతిపాదనకైనా అనుమతులు, లైసెన్సులు కేంద్రం, రాష్ట్రం, సంబంధిత ఏజెన్సీల నుంచి ఆమోదం పొందిన తరువాతే మంజూరు అవుతుంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. దేశంలో పునరుపయోగ విద్యుత్ ఉత్పత్తి పట్ల ప్రభుత్వం ఆసక్తితో ఉందని నూతన, పునరుపయోగ విద్యుత్ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలియజేశారు. లైసెన్సుల జారీకి, అనుమతి మంజూరుకు ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సంబంధిత ఏజెన్సీల నుంచి ఆమోదముద్ర కోరినట్లు మంత్రి తెలిపారు. మంత్రి సమాధానంతో సంతృప్తి చెందని కాంగ్రెస్ సభ్యులు జాతీయ భద్రతపై నినాదాలు చేసి, సభ మధ్యంలోకి దూసుకుపోయారు. వారు డిఎంకె సభ్యులతో పాటు ఆతరువాత వాకౌట్ చ.

# తొందరగా పిల్లలను కనండి

## పెళ్లయిన జంటకు ఉదయనిధి సూచన

చెన్నై,మార్చి12(తెలంగాణ వీణ):

లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో తమిళనాడు గత కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తోన్న సంగతి తెలిసిందే. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే, రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని అక్కడి నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా ఉదయనిధి 72 మంది జంటలకు సామూహిక వివాహాలు జరిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. అయితే ఎక్కువ మందిని మాత్రం కనొద్దని సూచించారు. ' 2026 తర్వాత అమల్లోకి వచ్చే ఈ డీలిమిటేషన్ పక్రియ జనాభా ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాలను తిరిగి రూపొందిస్తుంది.రాష్టాల్లోని జనాభాకు సరైన ప్రాతినిధ్యం లభించేలా పార్లమెంటులో , అసెంబ్లీల్లో సీట్లుండేలా చూసే పక్రియలో ఎక్కువ సీట్లు ఇవ్వాలంటే , కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు జనాభా సంఖ్యను పర్యవేక్షిస్తోంది. తమిళనాడుతోసహా దక్షిణాది రాష్ట్రాలు దశాబ్దాలుగా జననాల రేటను నియంత్రిస్తూ వస్తున్నాయని, దీని మూలంగా పార్లమెంటరీ ప్రాతినిధ్యంలో వాటి వాటా తగ్గే అవకాశం ఉంది ' అని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తమిళనాడు నుంచి 39 మంది ఎంపీలు ఉన్నారని, రాష్ట్ర జనాభబూా 7 కోట్లు కాబట్టి , డీలిమిటేషన్ పక్రియ అమల్లోకి వస్తే ఆ సంఖ్య 31 కి తగ్గుతుందని ఆయన అన్నారు. అయితే ఎక్కువ జనాభా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలు మాత్రం 100 కు పైగా సీట్లు పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీని ప్రకారం చూస్తే రాష్ట్ర జనాభా కూడా అధికంగా ఉండాలని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# అసెంబ్లీ సమావేశాలకు కెసిఆర్ హాజరు

## స్వాగతించిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

హైదరాబాద్,మార్చి12(తెలంగాణ వీణ):

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీకి హాజరయ్యారు. దాదాపు 50 నిమిషాలు ముందుగానే అసెంబ్లీకి వచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్వాగతం పలికారు. అయితే గత పదిహేను నెలలుగా ప్రధాన ప్రతిపక్షనేతగా కేసీఆర్ అసెంబ్లీకి రావడంలేదన్న విమర్శల నేపథ్యంలో.. ఈసారి అసెంబ్లీకి హాజరుకావాలని నిర్ణయించుకున్నారు. . ఇందులో భాగంగా 50 నిమిషాలు ముందుగానే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్.. ముందుగా అసెంబ్లీ ఇన్నర్ లాబీలోని బీఆర్ఎస్ఎల్పీలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో అధినేత సమావేశమయ్యారు. అయితే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినా పలువు పార్టీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్సీలు సమయానికి సభకు రాలేదు. మంగళవారం జరిగిన ఎల్పీ సమావేశంలో బీఆర్ఎస్ సభ్యులంతా ముందుగానే అసెంబ్లీకి రావాలని కేసీఆర్ ఆదేశించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఆ పార్టీలోని పలువురు సభ్యులు మాత్రం తీరుమార్చుకోని పరిస్థితి.మరోవైపు బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో ప్రతిపక్షనేత కేసీఆర్‌ను అశ్వారావుపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆదినారాయణ కలిశారు. మర్యాదపూర్వకంగానే కేసీఆర్‌ను కలిశానని కాంగ్రెస్ ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. గతంలో ఆదినారాయణ బీఆర్ఎస్‌లో పనిచేశారని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. అయితే అసెంబ్లీ లాబీలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో మాజీ మంత్రి కేటీఆర్ (ఈనీసప।స ఓతినితిబబి।స ఐ÷ుఖీ) ముచ్చటించారు. ముఖ్యమంత్రి పేరు ఏంటంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆదినారాయణను అడిగారు కేటీఆర్. రేవంత్ రెడ్డి అంటూ ఎమ్మెల్యే సమాధానం ఇచ్చారు. అయితే బీఆర్ఎస్ ప్రోడక్ట్ కాబట్టి సరైన సమాధానం చెప్పారంటూ కేటీఆర్ టీజ్ చేశారు. అయితే 2014 ఎన్నికల్లో అశ్వారావుపేట నుంచి బీఆర్ఎస్ తరవున ఆదినారాయణ పోటీ చేసిన విషయం తెలిసిందే.

# గవర్నర్ ప్రసంగం అంటే గౌరవం లేదా

## బిఆర్ఎస్ నేతల తీరు దుర్మార్గం

## మండిపడ్డ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

హైదరాబాద్,మార్చి12(తెలంగాణ వీణ):

వర్నర్ ప్రసంగాన్ని అవహేళన చేయడం తగదని, కనీసం గవర్నర్ ప్రసంగాన్ని గౌరవించే సంస్కృతి కూడా బీఆర్ఎస్ నేతలకు లేకుండా పోయిందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ, బీఆర్ఎస్ నేతల తీరును తీవ్రంగా విమర్శించారు. గబీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై విమర్శలు చేయడానికి ముందుగా అసెంబ్లీకి హాజరై సలహాలు, సూచనలు ఇవ్వాలని ప్రభుత్వ విప్ సూచించారు. ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను పట్టించుకోవడం లేదని, వారు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని ఆయన పేర్కొన్నారు. ప్రజలు వారి తీరును గమనిస్తున్నారని, విపక్షంగా వారు సరిగ్గా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తున్నారని ఐలయ్య పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ, కులగణన వంటి కీలక నిర్ణయాలతో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. అయితే, ఈ కులగణనలో కల్వకుంట్ల కుటుంబ సభ్యులు పాల్గొనకపోవడం దుర్మార్గమన్నారు. కేసీఆర్ ప్రభుత్వం హయాంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఆరోపిస్తూ, కాలేశ్వరం ప్రాజెక్టు పేరు మీద భారీగా కమిషన్లు దండు కున్నారని బీర్ల ఐలయ్య విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగిస్తుందని, గత 10 ఏళ్ల పాలనలో బీఆర్ఎస్ మిగిల్చిన అప్పులను తగ్గించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్లు రుణమాఫీ చేసినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో లక్ష రూపాయలు కూడా రుణమాఫీ చేయలేదని విమర్శించారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, కొత్త పథకాలను రూపొందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చినట్లు బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. పింక్ పార్టీ సోషల్ మీడియా తప్పుడు ప్రచారాన్ని ఆపాలని, రేవంత్ రెడ్డి తీసుకుంటున్న అభివృద్ధి చర్యలను అడ్డుకోవడం బీఆర్ఎస్ ఆలోచనగా మారిందని అన్నారు. తెలంగాణ సచివాలయంలో రాష్ట్రం తల్లికి స్మారకంగా తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలని, కానీ కేసీఆర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ప్రతి అంశంలో కమిషన్ల కోసం పనిచేసిన బీఆర్ఎస్ ఇప్పుడు అనవసరమైన ఆరోపణలు చేస్తోందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులు, అవినీతి, పాలనలో చేసిన పొరపాట్లను సీఎం రేవంత్ రెడ్డి సరిదిద్దుతున్నారని బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు.

# 27 వరకు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

## 19న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

## బిఎసి సమావేశంలో నిర్ణయం

హైదరాబాద్,మార్చి12(తెలంగాణ వీణ):

ఈ నెల 19న తెలంగాణ బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈమేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. 13న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ ఉండనుంది. 14న హోలీ సందర్భంగా అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. 17, 18 తేదీల్లో బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ నెల 27 వరకు బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. 21 నుంచి 26 వరకు పద్దులపై చర్చ ఉండనుంది.

# దండి మార్చ్‌కు 95 ఏళ్లు

## స్వాతంత్రోద్యమంలో కీలక పోరాటం

గాంధీనగర్,మార్చి12(తెలంగాణ వీణ):

సరిగ్గా 95 ఏళ్ల క్రితం, ఇదే రోజు అంటే, 1930, మార్చి 12వ తేదీన జాతిపిత మహాత్మా గాంధీ గుజరాత్‌లోని సబర్మతి ఆశ్రమం నుంచి 390 కిలోమీటర్ల దూరంలోని దండికి యాత్రను ప్రారంభించారు. భారత్‌లో విస్తారంగా దొరికే ఉప్పుపై కూడా బ్రిటిష్ పాలకులు పన్ను విధించడాన్ని వ్యతిరేకిస్తూ గాంధీజీ ఈ దండియాత్రను ప్రారంభించారు...గాంధీజీ వేషభాషలు చాలా మామూలుగా కనబడతాయి. ఇంగ్లండు చదువు గానీ, దక్షిణాఫ్రికా అనుభవం గానీ ఆయనకు ఉన్నట్టు మాటలు, దుస్తుల ద్వారా అంచనా వేయలేం. ఈ దండి సత్యాగ్రహం భావనలో రెండు అంశాలు మనం గమనించవచ్చు. ఒకటి ఉప్పు, రెండవది నడక. గాలి, నీరు తర్వాత ముఖ్యమైనది ఉప్పు అని గాంధీజీ దండి సత్యాగ్రహం గురించి వివరిస్తూ పేర్కొన్నారు. అప్పటి బ్రిటీష్ వారు భారతీయుల నుంచి వసూలు చేసే పన్నుల్లో ఉప్పు పన్ను 8.2 శాతం ఆక్రమించేది. నిజానికి సుదీర్ఘమైన సముద్రతీరంగల ఈ దేశంలో ఉప్పు వద్దన్నా లభిస్తుంది. మనకు సూర్యరశ్మి కూడా కొరత కాదు. అయితే బ్రిటీష్ వాళ్ళు తమకనుకూలం గా ఉప్పు తయారీని నిషేధిస్తూ చట్టాలు చేశారు. ఈ ఉప్పు పన్ను ధనికుల కన్నా పేదవారినే ఎక్కువ బాధించేది.ఈ ఉద్యమంతోనే భారతదేశానికి స్వాతంత్యం÷-ర ఇవ్వక తప్పని పరిస్థితి ఏర్పడింది...అది అలా ఉంచి..దండి మార్చు ముందు.. ఆ తరువాత గాంధీ ఫోటోల మధ్య వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తుంది. అదే ఊతకర్ర. గాంధీ 1930లో దండి మార్చ్ శాసనోల్లంఘన ఉద్యమాన్ని ప్రారంభించినప్పుడు చేతిలో ఊతకర్ర చేరింది. 1930, మార్చి 12న తన 60 ఏళ్ల వయసులో మహాత్మా గాంధీ అహ్మదాబాద్లోని సబర్మతి ఆశ్రమం నుండి ఉప్పు చట్టాన్ని ఉల్లంఘించడానికి చారిత్రాత్మక యాత్రకు బయలుదేరారు. అప్పుడు గాంధీ సహచరుడు, స్నేహితుడు కాకా కలేల్కర్ మహాత్మునికి ఊతమిచ్చేందుకు ఒక కర్ర అవసరమని భావించారు. గాంధీ సాగించే అంత సుదీర్ఘ నడకలో ఆ కర్ర ఉపయోగకరంగా ఉండవచ్చనుకున్నారు.ఈ ఊతకర్రను తీసుకుని గాంధీ 24 రోజుల పాటు ప్రతిరోజూ పది మైళ్లు నడిచేవారు. ఈ నేపథ్యంలోనే ఆ ఊతకర్రకు అంత ప్రాధాన్యత ఏర్పడింది. కాగా గాంధీ తన జీవితంలో అనేక ఊతకర్రలను ఉపయోగించారు. అయితే ఆయన దండి మార్చ్ ఉపయోగించిన ఊతకర్ర ఆ ఉద్యమానికి ప్రతీకగా మారింది. ఇది గాంధీ ఊతకర్రగా ప్రసిద్ధి చెందింది.ఈ కర్ర బలంగా ఉంటుంది. 54 అంగుళాల ఎత్తు కలిగిన వెదురు కర్ర ఇది. ఈ ప్రత్యేకమైన వెదురు కర్ణాటక తీర ప్రాంతంలోని మల్నాడులో మాత్రమే పెరుగుతుంది. 1948 జనవరి 30వ తేదీ వరకు అంటే గాంధీ హత్యకు గురయ్యే వరకు ఈ ఊతకర్ర గాంధీ దగ్గరే ఉంది. ప్రస్తుతం ఈ ఊతకర్ర న్యూఢిల్లీలోని రాజాఘాట్లో ఉన్న నేషనల్ గాంధీ మ్యూజియంలో ఉంది...



# సన్నాల సాగుపై రైతుల ఆసక్తి

## ధాన్యం ధరల పెరుగుదలతో మారుతున్న రైతు

నిజామాబాద్,మార్చి12(తెలంగాణ వీణ):

జిల్లాలో యాసంగి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. యాసంగిలో సన్న వరి వేయడంతో రైతులు సాగులో నిమగ్నమయ్యారు. దొడ్డురకాలకు డిమాండ్ లేకపోవడంతో సన్న రకాలపై రైతులు మొగ్గు చూపుతున్నారు. సన్నరకానికి ప్రభుత్వం 500 బోనస్ ప్రకటించడంతో ఇప్పుడు రైతులు వాటిని పండిస్తున్నారు. ప్రజలు కూడా ఇప్పుడు సన్నరకాలకు అలవాటు పడ్డారు. జిల్లాలో వరి ఎక్కువ సాగు చేయడం వల్ల రైతులు ధాన్యం అమ్ముకునేందుకు తిప్పలు పడే పరిస్థితులు ఏర్పడ నున్నాయి. జిల్లాలో వర్ని, మోస్రా, చందూర్, కోటగిరి, రుద్రూర్ మండలాల పరిధిలో వరి సాగును ముందుగా చేశారు. ఈ నెలాఖరు నుంచి వరి కోతలను మొదలు పెట్టనున్నారు. ఈ మండలాల పరిధిలోని రైతులు ఇప్పటికే సూర్యాపేట, కర్నూల్, బల్లారి వ్యాపారులతో ఒప్పందాలను చేసుకుంటున్నారు. వరికోతలు మొదలుపెట్టగానే వారికే ధాన్యాన్ని అమ్మేందుకు సిద్ధమవుతున్నారు. ప్రధానంగా సన్నబియ్యం ధరలు అనూహ్యంగా పెరగడం, మార్కెట్లో డిమాండ్ పెరగడంతో రైతులు ఈ రకాలకు మొగ్గు చూపారు. దీంతో అమ్మకాల్లో పెద్దగా ఇబ్బందులు ఉండవని భావిస్తున్నారు. గతేడాది నుంచి ఇదే పద్ధతి అవలంబిస్తున్నారు. రైతులు ఆరుతడి పంటలను సైతం ఎక్కువ మొత్తంలో సాగు చేశారు. జిల్లాలో పంటల సాగు వాస్తవ పరిస్థితిని తెలుసు కునేందుకు వ్యవసాయ అధికారులు క్లస్టర్‌ల వారీగా క్రాప్ బుకింగ్‌ను చేస్తున్నారు. ప్రతి గ్రామ పరిధిలోకి వ్యవసాయశాఖ అధికారులు వెళ్లి క్రాప్ బుకింగ్ యాప్ ద్వారా సర్వే నెంబర్‌లను నమోదు చేస్తున్నారు. సర్వే మ్యాప్‌లో రైతులు వేసిన పంటల వాస్తవ పరిస్థితిని గుర్తించి విస్తీర్ణాన్ని నమోదు చేస్తున్నారు. ఏయే పంటలు వేశారో వివరాలను నమోదు చేస్తున్నారు. వరితో పాటు ఏ పంటలు ఎక్కువగా వేశారో వాటిని నమోదు చేస్తున్నారు. పంటల మార్పిడికి రైతులు మొగ్గుచూపారా లేదా అనే అంశాలను ఈ క్రాప్ బుకింగ్ ద్వారా వివరాలను తెలుసుకుంటున్నారు. మొత్తం జిల్లాలో సాగైన పంటల విస్తీర్ణం, వాటి వివరాలను వెంటనే ట్యాబ్‌లో నమోదు చేసి ప్రభుత్వానికి పంపించారు. జిల్లాలో సన్న రకాలు సాగుచేసిన రైతులతో రైస్ మిల్లర్‌లు కూడా ఒప్పందాలు చేసుకుంటున్నారు. తమ మిల్లులకు దగ్గరగా ఉన్న గ్రామాల్లో రైతులు వేసిన పంటలను కొనుగోలు చేసేందుకు ఒప్పందాలు చేసుకుంటున్నారు. జిల్లాలో పంటల సాగు మొదట తగ్గినా.. రైతులు ఆరుతడి పంటలను వేయడంతో సాగు పెరిగిందని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. క్రాప్ బుకింగ్ ద్వారా పంటల వాస్తవ పరిస్థితిని నమోదు చేశామని తెలిపారు. వరి కొంతమేర తగ్గిన ఎర్రజొన్న, సజ్జ, నువ్వులు, పొద్దుతిరుగుడు పంటలు పెరిగాయన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే కొంతమేర పంటలు తగ్గినా ఎక్కువ మొత్తంలోనే సాగు కొనసాగించారు. జిల్లా వ్యాప్తంగా గడిచిన నెల రోజులుగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న క్రాప్ బుకింగ్ వల్ల పంటల సాగు వాస్తవ పరిస్థితి బయటపడింది. గత సంవత్సరంకంటే లక్ష ఎకరాల వరకు వరి తగ్గుతుందని వ్యవసాయశాఖ అంచనా వేస్తోంది. వేసినా.. పంటల సాగు తగ్గలేదు. జిల్లాలో శ్రీరాంసాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టుల ఆయకట్టుతో పాటు గుత్ప, అలీసాగర్, లక్ష్మి కాల్వల కింద వరి ఎక్కువగా సాగు చేశారు. వీటితో పాటు రామడుగు రిజర్వాయర్ కింద వరి వేశారు. జిల్లాలోని ప్రాజెక్టుల ఆయకట్టులేని ప్రాంతాల్లో బోర్ల కింద వరిసాగు కొనసాగించారు. ప్రభుత్వం కొనుగోలు చేయకున్నా ధాన్యాన్ని అమ్ముకునేవిధంగా ఎక్కువ మొత్తంలో సన్న రకాలను వేశారు. .

# సోషల్ మీడియాలో రేవంత్‌పై దుష్ప్రచారం

## ఇద్దరు యూట్యూబర్లను అరెస్ట్ చేసిన పోలీసులు

హైదరాబాద్,మార్చి12(తెలంగాణ వీణ):

సామాజిక మాధ్యమాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వీడియోలు పోస్టు చేసిన ఇద్దరు యూట్యూబర్‌లను పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాలను సైబర్ క్రైమ్ అదనపు సీపీ విశ్వప్రసాద్ మీడియాకు వెల్లడించారు. 'నిప్పు కోడి' అనే ఎక్స్ హ్యాండిల్‌లో సీఎంను తిడుతున్న వీడియో వైరల్‌గా మారిందని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి కైలాష్ ఫిర్యాదు చేశారు. పల్స్ టీవీకి చెందిన ఓ రిపోర్టర్ గుర్తు తెలియని వ్యక్తిని ఇంటర్వ్యూ చేశారు. అందులో మాట్లాడిన వ్యక్తి సీఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. పల్స్ టీవీ ఉద్దేశ పూర్వకంగానే ఈ వ్యాఖ్యలు చేయించిందని దర్యాప్తులో గుర్తించాం. పల్స్ టీవీలో వచ్చిన ఈ వీడియోను 'నిప్పుకోడి' అనే ఎక్స్ హ్యాండిల్‌లో ట్రోల్ చేశారు. కేసు దర్యాప్తు చేసి ఆ టీవీ ఛానెల్ సీఈవో, జర్నలిస్ట్ రేవతితో పాటు పల్స్ టీవీ ప్రతినిధి బండి సంధ్య అలియాస్ తన్వి యాదవ్‌ను అరెస్ట్ చేశాం.

# మోహన్‌బాబుతో మాకెలాంటి భూ లావాదేవీలు లేవు

## సౌందర్య ఆస్తులతో మంచు కుటుంబానికి సంబంధం లేదు

## ఆరోపణలను తోసిపుచ్చిన సౌందర్య భర్త రఘు

హైదరాబాద్,మార్చి12(తెలంగాణ వీణ):

సినీ నటులు మంచు మోహన్ బాబు, సౌందర్య ఆస్తి వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. హైదరాబాద్ జల్‌పల్లిలోని మోహన్ బాబు నివాసానికి సంబంధించిన ఆరు ఎకరాల భూమిని సౌందర్య నుంచి ఆయన అక్రమంగా లాక్కున్నారని, అలాగే సౌందర్యను మోహన్ బాబు హత్య చేయించారంటూ ఖమ్మం జిల్లా పోలీసులకు ఫిర్యాదు అందిన విషయం తెలిసిందే. ఈ వార్త ఇప్పుడు పెను సంచలనం సృష్టిస్తోంది. అయితే దీనిపై సౌందర్య భర్త రఘు స్పందించారు. సౌందర్య మరణంలో మోహన్ బాబు లేదని, తమ ఆస్తిని ఆయన లాక్కున్నారనే ఆరోపణలను రఘు ఖండించారు. హైదరాబాద్‌లోని ఆస్తి విషయమై కొన్ని రోజులుగా తప్పుడు వార్తలు వస్తున్నాయని ఆయన అన్నారు. అవన్నీ నిరాధారమైన ఆరోపణలని కొట్టిపారేశారు. తన భార్య సౌందర్య నుంచి మోహన్ బాబు అక్రమంగా పొందిన ఆస్తి ఏదీ లేదని రఘు తేల్చి చెప్పారు. తనకు తెలిసినంత వరకూ మోహన్ బాబుతో తాము ఎలాంటి ఆర్థిక లావాదేవీలు జరపలేదని స్పష్టం చేశారు. మోహన్ బాబుతో తమకు 25 ఏళ్లుగా బలమైన మంచి సంబంధాలు ఉన్నాయని తెలిపారు. తన భార్య, బావ, అలాగే ఇరుకుటుంబాలు ఎల్లప్పుడూ సత్సంబంధాలు కలిగి ఉన్నట్లు చెప్పుకొచ్చారు. ఆస్తి వ్యవహారంలో జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని, తమ నుంచి ఆయన ఎలాంటి ఆస్తులూ స్వాధీనం చేసుకోలేదని మరోసారి సుస్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు వార్తలు ప్రచారం చేయె?ద్దని కోరుకుంటున్నట్లు రఘు విజ్ఞప్తి చేశారు. కాగా, 17 ఏప్రిల్ 2004న లోక్ సభ ఎన్నికల ప్రచారానికి హెలికాప్టర్‌లో వెళ్తూ ప్రముఖ నటి సౌందర్య చనిపోయిన సంగతి తెలిసిందే.

# తెలంగాణ ప్రతినిధుల విషయం తేల్చండి

## చంద్రబాబుకు కొండా సురేఖ లేఖ

హైదరాబాద్,మార్చి12(తెలంగాణ వీణ):

తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల అమలు విషయమై తితిదే అధికారులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విన్నవించారు. ఈ మేరకు ఆమె బాబుకులేఖ రాశారు. 'తిరుమల వెంకన్న దర్శనం కోసం తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల సిఫార్సు లేఖలను అనుమతించాలని నిర్ణయించడం సంతోషం కలిగించింది. అయితే, తితిదే అధికారులు మీ ఆదేశాలను సరిగ్గా పట్టించుకోవడం లేదు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఈ విషయంలో తితిదేకు సత్వరమే సూచనలు ఇవ్వాలని కోరుతున్నాం' అని చంద్రబాబుకు ఆమె విజ్ఞప్తి చేశారు.



# జిల్లా స్థాయి యువ ఉత్సవ్ పోస్టర్ ఆవిష్కరణ

**తెలంగాణ వీణ ఆలేరు మార్చి 12**

యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం నెహ్రూ యువ కేంద్రం యాదాద్రి వారి ఆధ్వర్యంలో యువతకు దేశభక్తి స్ఫూర్తిని, భారత స్వాతంత్ర్య పోరాటం విలువలను పునరుజ్జీవింపజేయుటకై వికసిత్ భారత్ ఏ2047 లక్ష్యంగా జిల్లా స్థాయి యువ ఉత్సవ్ అను కార్యక్రమం మార్చి నెల 22 న శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆలేరు లో నిర్వహించడం జరుగుతుందని తెలియజేస్తూ కళాశాల ప్రిన్సిపాల్ అనుప నవీన్ కుమార్ పోస్టర్ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ వికసిత్ భారత్ ఏ2047 ఉద్దేశించి యువ కళాకారులు, రచయితలు, ఫోటోగ్రాఫర్‌లు, వక్తలు మరియు సాంప్రదాయ కళాకారులు తమ ప్రతిభను వ్యక్తీకరించడానికి ఇది ఒక అమూల్యమైన అవకాశమని తెలిపారు. ప్రతి ఈవెంట్‌కు మొదటి ద్వితీయ తృతీయ నగదు బహుమతులు మరియు ప్రశంస పత్రాలు ఉంటాయని తెలిపారు. పెయింటింగ్, వ్యాస రచన, మొబైల్ ఫోటోగ్రఫీ , డిక్లమేషన్(వక్తృత్వ), కల్చరల్ ఫెస్టివల్-గ్రూప్ ఈవెంట్స్, సైన్స్ మేళ పోటీలు నిర్వహించడం జరుతుందని తెలిపారు. యాదాద్రి జిల్లా మరియు 15 నుండి 29 సంవత్సరాల వయస్సు గల యువత ఈ కార్యక్రమం లో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి ప్రవీణ్ సింగ్, ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు పూల నాగయ్య, కొండ నాయక్, బలా లక్ష్మి, వెంకటేష్, అనూష, పద్మారావు, గోపి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 9052798602 సంప్రదించగలరు.




# రైతులపై ముసలి కన్నీరు కార్చడం ఆశ్చర్యం

## ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఐలయ్య

**తెలంగాణ వీణ ఆలేరు మార్చి 12**



10 సంవత్సరాలు రైతులను పట్టించుకోని టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇప్పుడు రైతులపై ముసలి కన్నీరు కార్చడం ఆశ్చర్యంగా ఉందని ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రజలను ఆర్థికంగా ముందుకు తీసుకొని వెళ్తుంటే సంక్షేమం ఒకవైపు అభివృద్ధి ఒకవైపుగా తీసుకొని వెళుతుంటే ప్రతిపక్షాలు ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగరణ చేయడం ద్వారా భారతదేశానికి రోల్ మేడలుగా రేవంత్ రెడ్డి తెలంగాణను నిలబెట్టారన్నారు. టిఆర్ఎస్ పార్టీ గత పది ఏళ్లుగా అధికారంలో ఉండి రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు. వచ్చిన పది నెలలకే రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు పెద్దపీట వేసిన ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం అన్నారు. సర్పంచుల బిల్లులను గత ప్రభుత్వం పెండింగ్లో పెట్టి వారి చావులకు కారణమైంది అన్నారు. గత ప్రభుత్వంలో సర్పంచ్ల యొక్క బిల్లులు మీరు చెల్లిస్తే ఇప్పుడు పెండింగ్ బిల్లులు ఎందుకు ఉంటాయని మీ వల్ల చాలామంది సర్పంచ్లు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. సర్పంచులు అప్పులపాలు కావడానికి ముఖ్య కారణం టిఆర్ఎస్ పార్టీ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలిపారు.

GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# విద్యార్థినిలు అన్ని రంగాల్లో రాణించాలి

## - యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్

**సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా మార్చ్-12తెలంగాణ వీణ**

సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి భూపతిపూర్ గ్రామంలో కస్తూరిబా హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు దాతలు ప్రముఖ వ్యాపారవేత్త కాంగ్రెస్ పార్టీ నాయకులు దుగ్యాల సంతోష్ రావు ఉచితంగా పరీక్ష ప్యాడ్స్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ ఒకప్పుడు మహిళలు చదువుకోవాలంటే చాలా ఇబ్బంది పడేదని మహిళలు గృహిణి గానే ఇండ్లలోనే ఉండేవారని ప్రస్తుతం అలా కాకుండా పురుషులు సమానంగా మహిళలు ఎదిగారని అందుకే ప్రభుత్వాలు మహిళలను ప్రోత్సహించడానికి ఎన్నో పథకాలు తీసుకువచ్చారని రిజర్వేషన్లు మహిళలకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని మీరు మంచి చదువులు చదివి ఉన్నత స్థానంలో ఉండాలని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అండగా ఉంటామన్నారు. యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ అన్నారు ప్రస్తుతం ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న చాలామంది ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారేనని, ప్రభుత్వ పాఠశాలలో చదివే వారిని తక్కువ అంచనా వేయరాదని, వారిలో చాలా నైపుణ్యత దాగి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ సభ్యులు ఆరేపల్లి సర్వేష్. ఎలగందుల మల్లేశం, ఉపాధ్యాయులు లక్ష్మి, కవిత, సునీత, విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**తెలంగాణ వీణ ఆలేరు మార్చి 12**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం రాఘవాపురం గ్రామంలో ఎన్ఆర్జిఎస్ నిధుల నుండి వచ్చిన 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను గ్రామ మాజీ ఎంపీటీసీ ఆరె ప్రశాంత్ గౌడ్ బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల ఉపేందర్, తుంగ కుమార్,నమిల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# స్వయం పరిపాలనా దినోత్సవం

**తెలంగాణ వీణవలిగొండ మండలం మార్చి12**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పాఠశాల విద్యార్థులే ఉపాధ్యాయులై తమతో చదివే తోటి విద్యార్థులకు పాఠాలు చెప్పి ఆనందపడిన శుభవేళ అందరు ఏంతో సంతోషంతో బుధవారం రోజున ప్రాథమిక పాఠశాల వలిగొండ యందు చూడచక్కని వస్త్ర ధారణతో విద్యార్థులు ఉపాధ్యాయులు గా స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్నారు. వివిధ రకాల అధికారులుగా, ఉపాధ్యాయులుగా విద్యార్థులు చక్కని ప్రతిభతో వారి పాత్రలను చాలా బాగా పోషించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలకుంట శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయనైనది. అదేవిదంగా గతంలో ఈ పాఠశాల పనిచేసి బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం చేయనైనది. ఈనాటి స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమం లో కలెక్టర్ గా పడాల హరీష్ , జిల్లా విద్యా శాఖాధికారిగా పోలేపాక ప్రణీత్ , మండల విద్యాధికారిగా లగ్గోని లక్ష్మి నర్సింహా, ప్రధానోపాధ్యాయులు గా బోనగిరి శ్రీనివాస్ , చైర్మన్ గా బోనగిరి అక్షరఇంకా కొంతమంది విద్యార్థులు వివిధ రకాల ఉపాధ్యాయులు గా పాత్ర పోషించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల చైర్మన్ గోవిందమ్మ , ఉపాధ్యాయులు మునగపాటి వరమ్మ, మామిడి కవిత, డెక్కెం విజయలక్ష్మి, ప్రశాంతి, ఉషా, కనకమ్మ ,తల్లితండ్రులు పాల్గొన్నారు.




# ఎస్సీ,ఎస్టీ కమిషనర్ లను ఘనంగా సన్మానించిన

## - కురుపాటి గణేష్

**చండూరు మార్చి 12తెలంగాణ వీణ:**

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ని,తెలంగాణ ఎస్సీ కమిషన్ మెంబర్ జిల్లా శంకర్ ని,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా వైస్ చైర్మన్ కురుపాటి గణేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా అధికార ప్రతినిధి పెరిక అంజయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ అట్రాసిటీ కేసులను తక్షణమే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని కోరారు.

# ప్రజాపోరును ఓర్వలేకనే విక్రమన్నను చంపిన మూరు?లు

## - ఎం.భిక్షపతి, ఏ.ఐ.కె.ఎం.ఎస్. రాష్ట్ర అధ్యక్షులు

**తెలంగాణ వీణ ఆలేరు మార్చి 12**

ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర నాయకులుగా ప్రజల కోసం పోరాడుతున్న విక్రమ్ సార్ అలియాస్ మందడి సత్తిరెడ్డిని రాడికల్స్ పేరుతో కొనసాగుతున్న లంపెన్ ముఠా దారుణంగా కాల్చి చంపారని అఖిల భారత రైతు కూలి సంఘం ఏ. ఐ.కె.ఎం.స్. రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి అన్నారు. బుధవారం విక్రమ్ సార్ 32వ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులోని సీపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో జరిగిన వర్ధంతి సభలో భిక్షపతి మాట్లాడుతూ మందడి సత్తిరెడ్డి తను చనిపోయే వరకూ విక్రమన్నగా విక్రమ్ సార్ గానే ప్రజల మధ్యన తిరిగాడని, ప్రజా సమస్యలపై పోరాడుతూ నల్లగొండ వరంగల్ ఖమ్మం జిల్లాల్లో విప్లవోద్యమాన్ని నిర్మించాడని, ఆ జిల్లాల్లోని గిరిజనులకు విప్లవ గురువుగా , పోడు కొట్టే రైతులకు అండగా నిలబడి పోరాడాడని, విప్లవకారులను చంపడనే లక్ష్యంగా బతికిన పీపుల్స్ వార్, రాడికల్ ముఠా విక్రమన్న పోరును చూసి ఓర్వలేక అన్నను హత్య చేశారని, విక్రం సార్ ని చంపితే ఇక ఎం-ఎల్ పార్టీ ఉండదని ఆలోచించారని, కానీ నేడు వారే చరిత్ర చెత్తబుట్టలో కలిసిపోయారని, విక్రమన్న మాత్రం చనిపోయి కూడా ప్రజల గుండెల్లో బతికిఉన్నాడని, విక్రమన్న ఇచ్చిన స్ఫూర్తితో న్యూడెమోక్రసీ పార్టీ నిరంతరం ప్రజల్లో వుంటూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కొట్లాడుతుందని, విక్రమన్న తిరిగిన ఖమ్మం వరంగల్ జిల్లాల్లో గిరిజనులకు లక్షల ఎకరాల పోడు భూములు పంచిపెట్టిందని,ఆదివాసీలను ఇబ్బంది పెడుతున్న ఫారెస్ట్ అధికారుల ఆగడాలకు అడ్డు నిలబడిందని, ఇవాళ ఆరు గారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తన హామీలు అమలు చేయకుండా ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని, పద్నాలుగు నెలకు గడిచినా ఏ ఒక్క హామీని పూర్తి చేయకుండా కాలం వెళ్లబుచ్చుతూ కేసీఆర్ పాలనను మరిపిస్తున్నారని, తెలంగాణ వచ్చిన పదేళ్ళ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మళ్ళీ అధికారం కావాలంటే ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని, బీ.ఆర్.ఎస్. పార్టీకి పట్టిన గతే కాంగ్రెస్ కి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఏ.ఐ.కె.ఎం.ఎస్. జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కల్లెపు అడివయ్య, బేజాడి కుమార్, ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, పి.ఓ.డబ్ల్యూ. జిల్లా కార్యదర్శి ఆర్.సీత, నాయకులు కొమురయ్య, మార్కొండయ్యా, ఆంజనేయులు, తమ్మడి అంజయ్య,రమేష్, వెంకటేష్, ప్రవీణ్,ఉదయ్ ,సుంచు రాములు తదితరులు పాల్గొన్నారు.




# కాలనీ నూతన కమిటీ ఎన్నిక

**తెలంగాణ వీణవలిగొండ మండలం మార్చి 12**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర నగర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం కాలనీవాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ గౌరవ అధ్యక్షునిగా వాకిటి అనంతరెడ్డి, అధ్యక్షునిగా భీమిడి యాదిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా కోన్ వాకుల సాయిలు, ప్రధాన కార్యదర్శిగా రచ్చ శ్రీనివాస్, కోశాధికారిగా మారోజు పోషణ చారి, సభ్యులుగా బత్తిని పాండు గౌడ్, ఎడ్ల నవీన్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం కాలనీ అధ్యక్షునిగా ఎన్నికైన తాను జడ్పిటిసి , ఎన్ ఆర్ జె సి నిధులనుండి సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో కాలనీలో విధి లైట్స్ ఏర్పాటు చేయడంతో పాటు కాలనీలో కమ్యూనిటీ హాలుకు జెడ్పిటిసి నిధులను మంజూరు చేయించి పనులు జరుగుతున్నాయని కాలనీవాసుల అందరి సహకారంతో కాలనీ అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. నూతన కమిటీ కూడా కాలనీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆయన సూచించారు. అనంతరం ఎన్నికైన కమిటీకి కాలనీవాసులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిలుముల మల్లారెడ్డి, కణతాల అశోక్ రెడ్డి, మారోజు అనిల్ కుమార్, వేముల వెంకటేష్, కౌకుంట్ల బాల్ రెడ్డి, ఆరూరు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌కు ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్సీ ఆఫర్

## నో చెప్పిన కేఎల్ రాహుల్

ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి తిరిగి వచ్చిన తర్వాత కెఎల్ రాహుల్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. కెప్టెన్సీకి నో చెప్పాడు. కెఎల్ రాహుల్ తీసుకున్న ఈ నిర్ణయం ఐపీఎల్ కెప్టెన్సీకి సంబంధించినది. ఐపీఎల్ 2025లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు కెప్టెన్ ఆఫర్‌ను రాహుల్ తిరస్కరించాడు. ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ రాహుల్‌కు కెప్టెన్సీని ఆఫర్ చేసిందని, దానిని అతను అంగీకరించలేదని నివేదిక పేర్కొంది. కెఎల్ రాహుల్ కెప్టెన్సీ ఆఫర్‌ను తిరస్కరించాడు. ఆటగాడిగా జట్టుకు మరింత సహకారం అందించాలనుకుంటున్నానని చెప్పాడు. కెఎల్ రాహుల్ జట్టు కెప్టెన్సీకి నిరాకరించిన తర్వాత, ఇప్పుడు అక్షర్ పటేల్ ఢిల్లీ ఫ్రాంచైజీకి నాయకత్వం వహించవచ్చని వార్తలు వస్తున్నాయి. ఎందుకంటే కెప్టెన్సీ ఈ రెండు పేర్ల మధ్యే జరిగింది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ రూ.14 కోట్లకు బిడ్డింగ్ చేసి కేఎల్ రాహుల్‌ను కొనుగోలు చేసింది. రాహుల్‌కు గతంలో ఐపీఎల్‌లో కెప్టెన్‌గా పనిచేసిన అనుభవం ఉంది. 2020-21లో పంజాబ్ కింగ్స్‌కు కెప్టెన్‌గా, 2022 నుండి 2024 వరకు లక్నో సూపర్ జెయింట్స్‌కు కెప్టెన్‌గా ఉన్నాడు. అతను ఢిల్లీలో చేరినప్పుడు కెప్టెన్సీ రేసులో అతడి పేరు ముందంజలో ఉంది. ఇప్పుడు రాహుల్ ఆటగాడిగా మాత్రమే ఆడాలనుకుంటున్నట్లు మీడియా నివేదికలు పేర్కొన్నాయి. రాహుల్ తీసుకున్న ఈ నిర్ణయం ఢిల్లీకి కూడా పని చేస్తుంది. ఐపీఎల్‌లో అత్యంత స్థిరంగా రాణిస్తున్న ఆటగాళ్లలో రాహుల్ ఒకరు. 2018 నుండి 2024 వరకు ఆడిన 7 ఐపీఎల్ సీజన్లలో 6 లో తను 500 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేశాడు. రాహుల్ కెప్టెన్ కాకపోతే అక్షర్ కెప్టెన్ కావడం ఖాయం. కానీ సమస్య ఏమిటంటే రాహుల్ లాగా అతనికి ఐపీఎల్‌లో కెప్టెన్సీ అనుభవం పెద్దగా లేదు. ఆటగాడిగా అతను బ్యాటింగ్, బౌలింగ్ రెండింటితోనూ చాలాసార్లు తనను తాను నిరూపించుకున్నారు. కానీ అతను ఇంకా కెప్టెన్‌గా తనను తాను నిరూపించుకోవాల్సి ఉంది. బహుశా ఢిల్లీ క్యాపిటల్స్ అతనికి ఆ అవకాశం ఇస్తుందేమో చూడాలి.




# టీమ్ ఇండియాపై సర్వత్రా ప్రశంసలు

### 25 ఏళ్ల నాటి పగకు ప్రతీకారం తీర్చుకున్న భారత్

### సీనియర్ల రాణింపుతో

### విమర్శకుల నోళ్లకు మూతలు

దుబాయ్ వేదికగా జరిగిన ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ ఫైనల్ పోరులో కివీస్ జట్టును మట్టి కరిపించి ఛాంపియన్స్ ట్రోఫీను మూడోసారి ముద్దాడింది టీమ్ ఇండియా. లీగ్ దశ నుంచి నాకౌట్ వరకు ఒక్క మ్యాచ్ ఓడిపోకుండా కప్ గెల్చుకుంది. 25 ఏళ్ల నాటి పగకు ప్రతీకారం తీర్చుకున్న టీమ్ ఇండియాను నిశితంగా గమనిస్తే ఓ అరుదైన ఫీట్ సాధించిందని చెప్పాలి. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 చేజిక్కించుకున్న టీమ్ ఇండియాలో చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. వయసు మళ్లింది..ఇక రిటైర్మెంట్ అవసరమనే ట్రోలింగ్‌కు చెక్ చెప్పడమే కాకుండా ఆ సీనియర్లే మ్యాచ్‌ను గెలిపించారు. టోర్నీ మొత్తం బౌలర్లతో ఆధిపత్యంగా సాగింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ ఫామ్‌లో రావడమే కాకుండా ముగ్గురూ మూడు నాలుగు సందర్భాల్లో జట్టును ఆదుకున్నారు. ఎంతైనా సీనియార్టీ పనిచేస్తుందని రుజువు చేశారు. అందరి నోళ్లకు మూతలు వేశారు. ఇదంతా ఓ ఎత్తైతే టోర్నీలో ఏ ఇతర జట్టుకు లేని ప్రత్యేకత టీమ్ ఇండియాలో ఉంది. అదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కైవసం చేసుకున్న టీమ్ ఇండియాలో కొన్ని ప్రత్యేకతలున్నాయి. టీమ్ ఇండియా ప్లేయింగ్ 11లో 10 మంది ఆటగాళ్ల వయస్సు 30 ఏళ్లు దాటి ఉంది. ఐసీసీ టోర్నమెంట్ గెలిచిన ఓల్డ్ టీమ్‌గా భారత జట్టు నిలిచిందని చెప్పవచ్చు. ఎందుకంటే మరే ఇతర జట్టులోనూ ఇంతమంది 30 ఏళ్ల వయస్సు దాటినవాళ్లు లేరు. టీమ్ ఇండియా తరపున ఆడిన ప్లేయింగ్ 11లో పది మంది వయస్సు మూడు పదులు దాటి ఉండటం విశేషం. ఒక్క శుభమన్ గిల్ ఒక్కడే 27 ఏళ్ల వయస్సు కలిగినవాడు. మరో 23 ఏళ్ల హర్షిత్ రాణా ఉన్నాడు కానీ మొదటి మ్యాచ్ తరువాత అతను 33 ఏళ్ల వరుణ్ చక్రవర్తితో రీప్లేస్ అయ్యాడు. ఇక ఈ టోర్నీకు ఎంపికై ఒక్క మ్యాచ్ ఆడని 30 ఏళ్ల వయస్సులోబడి ఉన్నవారిలో రిషభ్ పంత్ , అర్షదీప్ సింగ్, వాషింగ్టన్ సుందర్ ఉన్నారు. వీరిలో రిషభ్ పంత్ వయస్సు 27 , అర్షదీప్ సింగ్ 26 ఏళ్లు కాగా, వాషింగ్టన్ సుందర్ వయస్సు 25 ఏళ్లు. కానీ ఈ ముగ్గురు ఈ టోర్నీలో ఒక్క మ్యాచ్ ఆడలేదు. ప్లేయింగ్ 11లో ఏకంగా 10 మంది 30 ఏళ్ల వయస్సు దాటినవాళ్లు కావడం గమనార్హం. 30 ఏళ్లు దాటిన ఇంతమంది కలిగిన జట్టు ఐసీసీ టోర్నీ గెలవడం కూడా ఇదే తొలిసారి కావచ్చు. వయస్సు చెప్పుకోడానికే కానీ ఆటకు కాదని నిరూపించారు. అందుకే ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గెల్చుకుని ఛాంపియన్స్ అయ్యారు. మూడు పదుల వయస్సు దాటినా వాడి తగ్గలేదని నిరూపించారు.

# సన్ రైజర్స్ అభిమానులకు బిగ్ సర్ప్రైజ్

## సన్ రైజర్స్ కొత్త జెర్సీ విడుదల



ఐపీఎల్ జోష్ మరికొన్ని రోజుల్లోనే మొదలవబోతోంది. టోర్నీలోని ఫ్రాంచైజీల సందడి మాములుగా లేదు. హైదరాబ్దా కు చెందిన సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ తాజాగా అభిమానులకు బిగ్ సర్ప్రైజ్ ఇచ్చింది. ఈ సీజన్ కు గాను తమ జట్టు సభ్యులు ధరించే జెర్సీ ఫొటోలని తాజాగా విడుదల చేసింది. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఇన్ స్టాగ్రామ్ వేదికగా ఇందుకు సంబంధించిన పోస్టును రిలీజ్ చేశారు. ఈ వీడియో క్షణాల్లో వైరలైంది. కుర్రాళ్లు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ నూతన జెర్సీలను ధరించి, తగ్గేదేలే అన్నట్లుగా ఫోజు పెట్టారు. ఇక ఈ వీడియోపై కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లతో సోషల్ మీడియాను ఆరెంజ్ ఆర్మీ సభ్యులు షేక్ చేస్తున్నారు. దాదాపుగా గతేడాది ధరించిన జెర్సీలానే ఉంది. ఇక గతేడాది ధనాధన్ ఆటతీరుతో మైమరిపించిన సన్ రైజర్స్.. ఈ ఏడాది తన జట్టును మరింత పటిష్టం చేసుకుంది. కోర్ టీమ్ లోని చాలామంది ప్లేయర్లను రిటైన్ చేసుకున్న సన్.. ఈ ఏడాది ఇషాన్, మహ్మద్ షమీ, హర్షల్ పటేల్, ఆడమ్ జంపాలాంటి ప్లేయర్లను జట్టులోకి తీసుకుంది. దీంతో టీమ్ మరింత బలోపేతమైనట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు. గతేడాది ఫటాఫట్ ఆటతీరుతో ప్రత్యర్థి బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టారు సన్ బ్యాటర్లు. ముఖ్యంగా ఆరంభంలోనే ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ.. ప్రతి బంతిని బౌండరీకి తరలించాలని ఆడుతూ, ముచ్చెటమలు పట్టించారు. హెన్రీచ్ క్లాసెన్, నితీశ్ రెడ్డి కూడా ధనాధన్ ఆటతీరుతో ఎంతో మంది బౌలర్లకు నిద్ర లేని రాత్రుళ్లను మిగిల్చాడు. ఈ ఏడాది ఇషాన్, అభినవ్ మనోహర్ లాంటి హిట్టర్లతో బలం మరింత పెరిగింది. ఇక బౌలింగ్ లో షమీ, హర్షల్, జంపా, కెప్టెన్ పాట్ కమిన్స్ రాకతో మరింత స్ట్రాంగ్ గా మారింది. ఈనెల 23ను హైదరాబాద్ లోని ఉప్పల్ మైదానం వేదికగా తమ తొలి మ్యాచ్ ను ఆడనుంది. మ.3.30 గంటలకు మాజీ చాంపియన్ రాజస్థాన్ రాయల్స్ తో తలపడనుంది. 2016 టైటిల్ గెలిచిన్ సన్.. 2018, 2024లో రన్నరప్ గా నిలిచింది. దీంతో ఈసారి మరో టైటిల్ నెగ్గాలని భావిస్తోంది.




## ఆడవారిని నిందించడం ఫ్యాషన్ అయింది

## ధనశ్రీ వర్మ ఆసక్తికర పోస్ట్

టీమ్ ఇండియా క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ విడిపోతున్నారంటూ కొంతకాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. దీంతో తరచూ వీరు వార్తల్లో నిలుస్తున్నారు. ఇటీవల వీరికి విడాకులు మంజూరైనట్టు వార్తలు వచ్చాయి. కానీ అవి నిజం కాదని.. విడాకుల వ్యవహారం ఇంకా కోర్టు పరిధిలోనే ఉందని ధనశ్రీ వర్మ లాయర్ వివరణ ఇవ్వడంతో ఆ వార్తలకు బ్రేక్ పడింది. ఇక ఆదివారం జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌ను చాహల్ ఓ అమ్మాయితో కలిసి వీక్షించడం ప్రస్తుతం చర్చనీయాంశమవుతోంది. ఒకవైపు దేశమంతా టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన సంబరాల్లో ఉంటే.. మరోవైపు క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ గురించి కూడా అంతే చర్చ నడుస్తోంది. దీనికి కారణం చాహల్ సోషల్ మీడియా స్టార్, రేడియో జాకీ మహవష్‌తో జంటగా కనిపించాడు. దీంతో చాహల్-వర్మ విడిపోవడానికి ఈ అమ్మాయే కారణం అని రూమర్లు మొదలయ్యాయి. స్టేడియంలో ఇద్దరూ ఉన్న ఫొటోలు, వీడియోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలో ధనశ్రీ వర్మ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. మహిళలను నిందించడం ఎప్పుడూ ఫ్యాషనే అంటూ రాసుకొచ్చారు. ఈ పోస్టుకు నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. విడాకుల వార్తల విషయంలో తనపై వస్తున్న ట్రోల్స్‌కు ఆమె ఇలా స్పందించారంటూ కామెంట్స్ చేస్తున్నారు. దీంతో ప్రస్తుతం ధనశ్రీ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. చాహల్, ధనశ్రీ 2020లో వివాహం చేసుకున్నారు. కొరియోగ్రాఫర్‌గా, సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్‌గా తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు ధనశ్రీ.. పెళ్లి తర్వాత వీళ్లిద్దరూ ఇన్‌స్టాలో రీల్స్ చేస్తూ ఫ్యాన్స్‌ను అలరించేవారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ జంట.. గతంలో పెట్టిన పోస్టులు అభిమానులను గందరగోళానికి గురిచేశాయి. సోషల్ మీడియాలో వీరిద్దరూ ఒకరిని ఒకరు అన్‌ఫాలో చేసుకోవడం. ధనశ్రీ తన పేరు నుంచి చాహల్ పేరును తీసేయడంతో వీరు విడాకులు తీసుకోబోతున్నారంటూ రూమర్స్ వ్యాపించాయి. అంతేకాదు ధనశ్రీ, చాహల్ జంట ఇటీవల కోర్టుకు హాజరైనట్టు కథనాలు వచ్చాయి. వీరిద్దరికి 45 నిమిషాలు పాటు కౌన్సిలింగ్ ఇచ్చిన జడ్జి విడిపోవడానికి గల కారణాలు తెలుసుకున్నారని.. పరస్పర అంగీకారంతో జడ్జి విడాకులకు ఆమోదం తెలిపినట్టు తెలిసింది. ధనశ్రీ భరణంగా రూ.60 కోట్లు డిమాండ్ చేసినట్టు వార్తలు వినిపించాయి. ఈ వార్తలపై స్పందించిన ధనశ్రీ లాయర్.. న్యాయపరమైన ప్రక్రియపై అప్పుడే మాట్లాడడం సరికాదని.. ప్రస్తుతం ఈ వ్యవహారం కోర్టు పరిధిలో ఉందన్నారు.

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
గురువారం 13 మార్చి 2025




# సినిమా ప్రచారంలో హీరోల కొత్త పుంతలు

తెలుగు సినీ నటులు, కథానాయకులు తమ సినిమాను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లడానికి దొరికిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుంటున్నారు. ఎంత వీలైతే అంత.. ఎన్ని రకాల దారులుంటే అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు. భారీ బ్జడెట్‌తో నిర్మించినంత మాత్రాన సినిమాలు ఆడేస్తాయనుకోవడం పొరపాటు. ఈ సంక్రాంతికి విడుదలైన 'గేమ్ ఛేంజర్'లో స్టార్స్‌కు కొదవలేదు. నిర్మాణం విషయంలో రాజీపడలేదు. అయినా ప్రేక్షకుడికి నచ్చలేదు. అదే సమయంలో తక్కువ బడ్జెట్‌తో విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' కాసుల వర్షం కురిపించింది. సంక్రాంతి సందర్భంగా టెలికాస్ట్ అయిన ప్రతి టీవీ ప్రోగ్రామ్‌లో వీరిదే సందడి. అగ్ర కథానాయకుడు వెంకటేశ్ తన సినీ కెరీర్‌లో ఏ సినిమాకు చేయని రీతిలో ప్రచారం చేశారు. వేదికలపై డ్యాన్స్‌లు వేశారు.. టీమ్‌తో కలిసి క్రికెట్ ఆడారు.. రీల్స్ చేశారు.. దానికి తోడు ప్రేక్షకులను సినిమా ఎంటర్‌టైన్ చేయడంతో బాక్సాఫీస్ వద్ద రూ.300కోట్లు వసూలు చేసింది. అది కూడా తెలుగు మూవీగా వసూళ్లు రాబట్టడం విశేషం.ప్రస్తుతం ఓటీటీలు రాజ్యమేలుతున్న సమయంలో తమ సినిమాను జనాల్లోకి తీసుకెళ్లడానికి యువ కథానాయకులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఏ అవకాశాన్ని వదిలి పెట్టడంలేదు. సినిమా విడుదలయ్యే వరకూ దాని గురించి మాట్లాడుకునేలా చేస్తున్నారు. నాని నిర్మాణ భాగస్వామిగా వస్తున్న చిత్రం 'కోర్ట్'. ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల జరిగిన కార్యక్రమంలో 'కోర్ట్' నచ్చకపోతే నా హిట్ 3 చూడొద్దు' అని స్టేట్‌మెంట్ ఇచ్చారు. కంటెంట్‌పై ఆయనకున్న నమ్మకం అది. 'దిల్‌రుబా' కోసం కిరణ్ అబ్బవరం బైక్‌ను బహుమతిగా ఇచ్చారు. ''÷ట్స్ నచ్చకపోతే నన్ను చితగ్గొట్టండి' అని నిర్మాత రవి అంటున్నారు. ప్రేక్షకుడిని థియేటర్ వరకూ రప్పించడం కంటే పెద్ద సవాల్ ఏదీ లేదిప్పుడు. అందుకు చిత్ర బృందాలు తమ వంతు ప్రయత్నం చేస్తున్నాయి. అగ్ర కథానాయకులు, దర్శకుల సినిమాలకు ప్రచారం పెద్దగా అవసరం లేదు. అలాగని, వాళ్లు చూస్తూ కూర్చోరు. దర్శకుడు రాజమౌళిని తీసుకుంటే, ఆయన సినిమా మొదలైన దగ్గరి నుంచి విడుదలయ్యే వరకూ నిత్యం వార్తల్లో ఉంటుంది. సాధారణంగా రాజమౌళి సినిమా ప్రారంభానికి ముందు దాని గురించి కాస్త వివరాలు చెబుతారు. ఈసారి మహేశ్‌బాబుతో చేస్తున్న మూవీ మొదలు పెట్టిన తర్వాత ఇప్పటివరకూ ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఇది కూడా రాజమౌళి స్టకరాటజీ అయి ఉండవచ్చు. అల్లు అర్జున్ 'పుష్ప1'కు చేసిన మిస్టేక్ 'పుష్ప2' విషయంలో చేయలేదు. చిరంజీవి, బాలకృష్ణ వంటి హీరోలు వేదికలపై సుదీర్ఘ ప్రసంగాలతో అలరిస్తారు. తమిళ హీరోలు సూర్య, కార్తి, విక్రమ్, ధనుష్, శివకార్తికేయన్ తదితరులు తమ సినిమా కోసం ఇక్కడికి వచ్చి సందడి చేస్తారు. ఎప్పుడూ ప్రచారానికి వెళ్లని నయనతార ఇటీవల 'మూకుతీ అమ్మన్ 2' పూజా కార్యక్రమానికి హాజరయ్యారు. ఇలా చెప్పుకొంటూ వెళ్తే, ప్రతి నటుడు తమ సినిమాను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లాడానికి శ్రమిస్తూనే కనిపిస్తారు.

# నూడుల్స్ తిని కాలం వెళ్లబుచ్చాం

## పాత జ్ఞాపకాలు నెమరేసుకున్న దియామిర్జా



కెరీర్ బిగినింగ్‌లో సవాళ్లు ఎదుర్కోవడం ఎలాంటి ఆర్టిస్ట్‌కైనా సహజమే. ఇప్పుడు ఎంత పెద్ద స్టార్ అయినా కావచ్చు కెరీర్ బిగినింగ్‌లో ఇబ్బందులు సహజంగానే ఉంటాయి. మోడలింగ్‌లోకి అడుగుపెట్టిన సమయంలో తాను ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నట్లు చెప్పారు నటి దియా మిర్జా. ఆ సమయంలో చేతిలో డబ్బుల్లేక ఇబ్బందిపడ్డానని ఆమె అన్నారు. '2000లో నేను, ప్రియాంకా చోప్రా, లారా దత్తా.. మిస్ ఇండియా పోటీల్లో పాల్గొన్న విషయం అందరికీ తెలిసిందే. ప్రియాంకకు కుటుంబ సభ్యుల నుంచి ఎంతో సపోర్ట్ ఉండేది. మాకు సపోర్ట్ చేయడానికి ఎవరూ ఉండేవారు కాదు. మోడలింగ్‌లో రాణిస్తోన్న కారణంగా అప్పటికే లారా ముంబయిలో ఒక ఇరికింట్లో అద్దెకు ఉండేది. నేను ముంబయి వచ్చినప్పుడు.. ఆమె నాకెంతో సాయంగా నిలిచింది. తన రూమ్‌లో ఉండేందుకు అవకాశం కల్పించింది. చిన్న ఇల్లే అయినప్పటికీ మేమిద్దరం సర్దుకుపోయాం. ఫ్యాషన్ షోల్లో పాల్గొని.. ఖరీదైన దుస్తులు ధరించి నప్పటికీ ఒక్కోసారి చేతిలో చిల్లిగవ్వ ఉండేది కాదు. చాలీచాలని డబ్బుతోనే జీవితాన్ని కొనసాగించాం. కొన్నిసార్లు నూడుల్స్ తిని కడుపు నింపుకున్నాం. అలా చాలా రోజులు గడిపాం. మా పరిస్థితిని తలుచుకొని నవ్వుకునేవాళ్లం. ఖరీదైన దుస్తులు వేసుకున్నా.. తినేది మాత్రం నూడుల్స్ అనుకునేవాళ్లం' అని దియామిర్జా ఆ రోజులను గుర్తు చేసుకున్నారు. 2000 మిస్ ఇండియా పోటీల్లో లారా దత్తా విజేతగా కిరీటాన్ని అందుకోగా.. ఫస్ట్ రన్నరప్‌గా ప్రియాంకా చోప్రా, సెకండ్ రన్నరప్‌గా దియా మిర్జా నిలిచారు. 2001లో విడుదలైన 'రెహ్నా హై తేరే దిల్ మే'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు దియా మిర్జా. అనంతరం ఆమె బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేశారు. 2021లో విడుదలైన 'వైల్డ్ డాగ్' సినిమాలో ఆమె నటించారు.

# కార్తీక్ ఆర్యన్‌తో శ్రీలీల డేటింగ్

## కోడలుపై ఆర్యన్ తల్లి వ్యాఖ్యలపై చర్చ



బాలీవుడ్ నటుడు కార్తిక్ ఆర్యన్ , నటి శ్రీలీల డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొన్ని రోజుల నుంచి బీటౌన్‌లో ప్రచారం జరుగుతోంది. కార్తిక్ ఫ్యామిలీ పార్టీలో శ్రీలీల పాల్గొనడంతో ఈ వార్తలు తెరపైకి వచ్చాయి. ఇదిలాఉండగా, తమ ఇంటికి ఎలాంటి అమ్మాయి కోడలిగా రావాలో తెలియజేస్తూ కార్తిక్ ఆర్యన్ తల్లి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఐఫా' వేడుకల్లో పాల్గొన్న ఆమెను నిర్మాత కరణ్‌జోహార్ కాబోయే కోడలి గురించి ప్రశ్నించారు. 'ఒక మంచి వైద్యురాలు మా ఇంటికి కోడలిగా రావాలని మేమంతా కోరుకుంటున్నాం' అని ఆమె తెలిపారు.నటిగా రాణిస్తోన్న శ్రీలీల.. ప్రస్తుతం ఎంబీబీఎస్ చదువుతోన్న విషయం తెలిసిందే. చదువుతోపాటే కెరీర్‌లోనూ కొనసాగడంపై ఎన్నో సందర్భాల్లో ఆమె ఆనందం వ్యక్తంచేశారు. కార్తిక్ - శ్రీలీల డేటింగ్‌లో ఉన్నారంటూ ప్రచారం జరుగుతోన్న వేళ హీరో తల్లి వ్యాఖ్యలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. శ్రీలీలను ఉద్దేశించే ఆమె ఈ వ్యాఖ్యలు చేశారని పలువురు భావిస్తున్నారు.దక్షిణాదిలో హీరోయిన్‌గా గుర్తింపుతెచ్చుకున్న శ్రీలీల.. బాలీవుడ్‌లో తన సత్తా చాటుకునేందుకు సిద్ధమయ్యారు. అనురాగ్ బసు దర్శకత్వంలో ఆమె ఓ సినిమా చేస్తున్నారు. ఆ సినిమాలో కార్తిక్ ఆర్యన్ హీరోగా నటించడం విశేషం. ఈ సినిమా చిత్రీకరణ సమయంలోనే కార్తిక్ - శ్రీలీల మధ్య పరిచయం ఏర్పడిందని.. దీంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ కొంతమంది మాట్లాడుతున్నారు. మరికొంతమంది మాత్రం వాళ్లది కేవలం స్నేహం మాత్రమేనని.. ఆ స్నేహంతోనే ఆమెను ఆయన ఇంటికి ఆహ్వానించారని అనుకుంటున్నారు. మరోవైపు, ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారిన ఈ డేటింగ్ కథనాలపై నటీనటులు ఎక్కడా స్పందించలేదు. గత ఏడాది వరుస చిత్రాలతో బిజీగా ఉంది. అలాగే పరాజయాలు చవిచూసింది. అయినా ఆఫర్లకు కొదవేం లేదు. ఇప్పుడు కూడా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో అరడజను సినిమా లున్నాయి. బాలీవుడ్ హీరో కార్తిక్ ఆర్యన్‌తో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతుందనీ, డేటింగ్ చేస్తుందని వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. కార్తిక్‌తో కలిసి ఫ్యామిలీ పార్టీలో శ్రీలీల పాల్గొనడంతో ఈ వార్తలు తెరపైకి వచ్చాయి. అయితే ఈ గాసిప్పులపై శ్రీలీల ఎక్కడా స్పందించలేదు.




# ఇండస్ట్రీకి వచ్చి సెటిల్ కానివారిక అండ

## కిరణ్ అబ్బవరం హామీ



యువ కథనాయకుడు కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం దిల్‌రుబా. ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. రుక్సర్ థిల్లాన్ కథానాయికగా నటిస్తుండగా.. మార్చి 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది చిత్రయూనిట్. అయితే ఈ వేడుకలో కిరణ్ మాట్లాడుతూ.. ఇండస్ట్రీకి వచ్చి ఇబ్బంది పడుతున్న వారికి నేను తోడుంటానని తెలిపాడు. హైదరాబాద్‌లోని కృష్ణ నగర్‌కి నేను వచ్చినప్పుడు నాతో పాటు 50 మంది ఉండేవాళ్లం. అందరం కలిసి పనిచేయాలని చెప్పి బావార్చి దగ్గర కలిసేవాళ్లం. స్టోరీలు చెప్పుకునేవాళ్లం. అయితే రోజురోజుకి మా సంఖ్య తగ్గి 50 నుంచి 10కి పడిపోయింది. ఇప్పుడయితే ఇద్దరు ముగ్గురు కూడా కనిపించట్లేదు. దీనికి కారణం ఏంటి అంటే అవకాశలు రావడం. అవకాశం వచ్చిన వాళ్లు ఇక్కడనే సెటిల్ అవుతారు. కానీ అవకాశలు రాకుండా అలానే మిగిలిపోయిన వాళ్లు ఇంటికివెళ్లిపోతున్నారు. సినిమాలు అంటే పేరెంట్స్‌కి కూడ నమ్మకం లేదు. అందుకే ఇండస్ట్రీకి వచ్చి ఇబ్బంది పడుతున్న వారికి నేను తోడుండాలి అనుకుంటున్నాను. నేను ఇప్పుడు చిన్న హీరోనే కానీ నాకు తోచినంతా సాయం చేయడం చేస్తాను. ప్రతి సంవత్సరం సినిమా అంటే పిచ్చి ఉండే 10 మంది వ్యక్తులకు నేను ఆర్థిక సాయం చేయడమే కాకుండా ఆదుకుంటాను. కొత్త వారిని ఇండస్ట్రీలోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాను. నా సినిమాలలో కూడా కొత్తవారికి అవకాశం ఇవ్వమని నిర్మాతలను అడుగుతాను. నాకంటే టాలెంట్ ఉన్నవాళ్లు చాలమంది బయట ఉన్నారు. నాకు అవకాశం వచ్చింది. మీకు రేపు అవకాశం రావచ్చుంటూ కిరణ్ చెప్పుకోచ్చాడు.

# ఓటీటీలోకి ముఫాసా : ది లయన్ కింగ్'

హాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'ముఫాసా: ది లయన్ కింగ్' ఓటీటీలోకి రాబోతుంది. తాజాగా ఈ సినిమా ఓటీటీ అప్‌డేట్‌ని ప్రకటించారు. 'ది లయన్ కింగ్' సినిమాకు ప్రీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకోవడమే కాకుండా ఇండియాలోనే దాదాపు రూ.100 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇక తెలుగులో ముఫాసా అనే రాజు పాత్రకు మహేశ్ బాబు డబ్బింగ్ చెప్పగా.. బాలీవుడ్ హిందీ వెర్షన్‌కి షారుఖ్ ఖాన్ డబ్బింగ్ చెప్పాడు. ముఫాసా కొడుకు పాత్ర అయిన సింబా పాత్రకు షారుఖ్ కొడుకు ఆర్యన్ ఖాన్ డబ్బింగ్ చెప్పాడు.ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో ఈ చిత్రం మార్చి 26 నుంచి తెలుగుతో పాటు ఇంగ్లీష్, హిందీ, తమిళం భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు వెల్లడించింది.

# రాబిన్‌హుడ్‌లో క్రికెటర్ డేవిడ్ వార్నర్




హిట్టు ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా వరుస సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు నటుడు నితిన్. ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్. ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్నాడు. భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ సందర్భంగా వరుసగా ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్. యితే సినిమాలో ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ నటించబోతున్నాడని చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. డేవిడ్ ఈ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. అయితే రాబిన్ హుడ్ ప్రమోషన్స్‌లో డేవిడ్ వార్నర్ కూడా పాల్గొంటాడని దర్శకుడు వేణు తాజాగా తెలిపాడు. ఇక డేవిడ్ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌లో పాల్గొంటాడ లేదా నేరుగా ప్రీ రిలీజ్ వేడుకకు వస్తాడా అనేది తెలియాల్సి ఉంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.


Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written